
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

1

నవతెలంగాణ

బుధవారం 26 జులై 2023



విద్యుద్ఘాతంతో భార్యాభర్తలు మృతి

నవతెలంగాణ-ఝరాసంగం

అడవి పందుల నుంచి పంట రక్షణ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు తగిలి భార్యాభర్తలు మృతి చెందిన విషాదకర ఘటన మండల పరిధిలోని బిడేకన్నె గ్రామంలో జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. పొలం పనుల నిమిత్తం భార్యాభర్తలు ఇద్దరు కలిసి వెళ్లేవారని... గ్రామానికి చెందిన దేవదాస్ (34), మరియమ్మ (32) అనే దంపతులు మంగళవారం పొలానికి వెళ్లారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో పొలం పనులు ముగించుకొని సాయంత్రం తిరిగి ఇంటికి హడావిడిగా బయల్దేరారు. ఈ క్రమంలో అడవి పందుల బెడదకు తన పొలంలోని చెరకు పంటకు అమర్చిన కరెంటు కంచె తగిలి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. పొలం చుట్టూ విద్యుత్ తీగలను అమర్చిన విషయాన్ని మరవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్టు స్థానికులు చెబుతున్నారు. వారికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





దేశానికే ఆదర్శంగా తెలంగాణ

నవతెలంగాణ-గజ్వేల్

దేశానికే గుజరాత్ రాష్ట్రం ఒక రోల్ మోడల్ అని కేంద్రం ప్రభుత్వం అంటున్నప్పటికీ.. దేశానికి రోల్ మోడల్ గుజరాత్ కాదని తెలంగాణ రాష్ట్రం అని మహారాష్ట్రకు చెందిన సర్పంచుల బృందం కితాబిచ్చారు. గజ్వేల్ పట్టణంలోనీ పలు అభివృద్ధి పనులను పరిశీలించడానికి మహారాష్ట్రకు చెందిన సుమారు వందమంది సర్పంచుల బృందం మంగళవారం గజ్వేల్‌లో పర్యటించింది. వారికి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని సమీకృత మార్కెట్లో అభివృద్ధి పనులను సర్పంచుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అతి తక్కువ రోజుల్లోనే అభివృద్ధి చెంది.. దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముందు గుజరాత్ అభివృద్ధి విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం లాగా తమ మహారాష్ట్ర కూడా అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ లాంటి నాయకుడు తమకు అవసరమన్నారు. తెలంగాణలో రోడ్డు వ్యవస్థ , అడవుల అభివృద్ధి , మంచి నీటి సౌకర్యం, సాగు నీరు వంటి రంగాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పురోభివృద్ధి చెందిందన్నారు. ఇంతమంచి మార్కెట్ ఎప్పుడు ఎక్కడ చూడలేదన్నారు. పటిష్టమైన గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి గ్రామ ప్రజల చేతుల్లో సంపద పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.. రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడ్డాక జరిగిన అభివృద్ధి , వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు. రైతు రాజ్య స్థాపకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ సందర్భంగా వారి వెంట వైస్ చైర్మెన్ జకి ఉద్దీన్, మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ, మహారాష్ట్ర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఏడుకొండలు సేవలు మరువలేనివి

నవతెలంగాణ-నారాయణఖేడ్

సీఐగా పదోన్నతి పొందిన ఖేడ్ పోలీసు స్టేషన్ ఎస్సై ఏడుకొండలు విధి నిర్వహణలో చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శ్రమకు ఫలితమే పదోన్నతి అంటూ కొనియాడారు. పదోన్నతి రావడంతో ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలవగా.. శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు. ఎస్ఐ లక్ష్మణ్, పార్టీ ఖేడ్ మండలాధ్యక్షుడు పరమేష్ పాల్గొన్నారు.



డీఎస్పీని కలిసిన హెల్పింగ్ హ్యాండ్ యూత్ సభ్యులు

నవతెలంగాణ-సంగారెడ్డి

నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రమేష్ కుమార్‌ను హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్య ంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ ఉపాధ్యక్షుడు అఖిల్ మాట్లాడుతూ.. తమ యూత్ చేస్తున్న సేవా కార్యక్రమాలని డీఎస్పీకి వివరించినట్టు చెప్పారు. యూత్ సభ్యులు రఘు, గణేష్, మని తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-మనూర్

మనూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై అంబర్యాను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, విగ్రహం రామాగౌడ్ ట్రస్ట్ చైర్మెన్ వి.శ్రీనివాస్ గౌడ్ మంగళవారం సన్మానించారు. శాలువా కప్పి, పూలమాల వేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఆయనతో పాటు నాయకులు అంజగౌడ్, కృష్ణాగౌడ్ తదితులున్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూల్చివేత

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



శిథిలావస్థలో ఉన్న ఇల్లును కూల్చివేసి బాధితులను పునరావాస కేంద్రానికి తరలించినట్టు మున్సిపల్ నూతన కమిషనర్ సంగారెడ్డి తెలిపారు. సిబ్బందితో కలిసి ఎస్సీ కాలనీలో మంగళవారం ఆయన పర్యటించారు. శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మండల విద్యుత్ శాఖ ఏఈగా మనీష్

నవతెలంగాణ-కోహీర్

మండల విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ)గా మనీష్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విద్యుత్ శాఖ ఏఈగా పనిచేసిన అబ్దుల్లా నల్గొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఏఈ మనీష్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే తనకు వెంటనే సమాచారం అందిస్తే.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంబాల వద్ద, కరెంట్ వైర్లను తాకరాదని ప్రజలకు సూచించారు. నూతన ఏఈకి సిబ్బంది ఘనస్వాగతం పలికి సన్మానించి శుభాకాంక్షలు ఎలిపారు.

అర్హులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి


నవతెలంగాణ-పటాన్‌చెరు



అర్హులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పటాన్‌చెరు డిప్యూటీ తహసీల్దార్ బొమ్మ రాములు పిలుపునిచ్చారు. నూతన ఓటర్ల నమోదుపై అవగాహనా కార్యక్రమాన్ని గీతం విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి రాములు మాట్లాడుతూ.. జిల్లాలో నూతన ఓటరు నమోదు శాతం ఆశించిన దానికంటే తక్కువగా ఉన్నదన్నారు. దానిపై అవగాహన కల్పించేందుకుగాను 18 ఏళ్ల నిండిన వారితో ముఖాముఖి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అలాగే ఇప్పటికే ఓటరుగా నమోదు చేసుకున్నవారు ఏవైనా మార్పు చేర్పులు చేసుకునే వెసులుబాటును కూడా కల్పిస్తున్నామన్నారు. జనవరి 1, 2023కు 18 ఏండ్లు నిండిన వారంతా ఫారం-6ను నింపి నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు లేదా సవరణ (చిరునామా మార్పు) కోసం ఫారం-8 నింపాలని, ఇతర వివరాల కోసం 1950 టోల్ నంబర్‌కు ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటలలోపు సంప్రదించవచ్చన్నారు. ఎన్నికల అధికారుల వివరాల కోసం www.nvsp.in యాప్‌ను సందర్శించాలని సూచించారు. ఈ విషయాలన్నితోటి విద్యార్థులకు తెలియజేసి, అర్హులైన వారందరి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఈ సందర్భంగా సూచించారు.

పట్టు బిగించిన బీఆర్ఎస్







సంగారెడ్డి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో జరగబోయే ప్రమాదాన్ని గమనించిన బీఆర్ఎస్ అలర్ట్ అయింది. ఇంటలీజెన్స్ నివేదికల ఆధారంగా ప్రతికూల పరిస్థితులున్న మూడు నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించింది. పార్టీలో అసంతృప్తితో ఉన్న వాళ్లు చేజారిపో కుండా వాళ్లకు పదవులిచ్చి కాపాడుకోవడమే కాకుండా కాంగ్రెస్‌లోని అసంతృప్తులను పార్టీలో చేర్చుకోవడం ద్వారా బీఆర్ఎస్ పైచేయి సాధించింది. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించడంతో బీఆర్ఎస్ ఐదు నియోజకవర్గాల్లోనూ సేఫ్ జోన్‌లోకి వచ్చిందని చెప్పొచ్చు.

- ఐదు నియోజకవర్గాల్లో పట్టు బిగింపు
- ఇంటలీజెన్స్ నివేదిక ఆధారంగా.. కార్పొరేషన్ పదవులు, చేరికలకు ప్రాధాన్యత
- జహీరాబాద్‌లో కుదేలైన కాంగ్రెస్
- ఎమ్మెల్యే జగ్గారెడ్డితో బీఆర్ఎస్ సక్యత
- జిల్లాకు 4 రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్ పదవులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిల్లో సంగారెడ్డిలో కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తుంది. పటాన్‌చెరు, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్నారు. ఈ ఐదు నియోజకవర్గాల్లోనూ వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్న బీఆర్ఎస్ అధిష్టానం ముందే అలర్ట్ అయ్యింది. పార్టీలో అసంతృప్తితో ఉన్న వాళ్లను మచ్చిక చేసుకోవడమే కాకుండా ఇతర పార్టీ వాళ్లను ఆకర్షించడంతో సక్సెస్ అయ్యింది. నారాయణఖేడ్, పటాన్‌చెరులో పార్టీ గెలుపుకు అనుకూల పరిస్థితులే ఉన్నాయని, సంగారెడ్డి, అందోల్, జహీరాబాద్‌లో మాత్రం ప్రతికూల పరిస్థితులున్నాయంటూ ఇంటలీజెన్స్ నివేదికలందాయి. క్షేత్ర స్థాయి పరిస్థితులు కూడా ఇంటలీజెన్స్ నివేదికకు దరిదాపుల్లో ఉండే సరికి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు వెంటనే అప్రమత్తమయ్యారు. పరిస్థితుల్ని తమ వైపు తిప్పుకునేందుకు రంగంలోకి దిగి 'ఆపరేషన్ ఆకర్ష్' 'ఆపరేషన్ పదవులు' పేరిట పరిస్థితిని చక్కదిద్దారు.

ఆపరేషన్ ఆకర్ష్ సక్సెస్..

ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా ప్రతికూల పరిస్థితులున్న జహీరాబాద్, సంగారెడ్డిలో పలువురు కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. కొందరితోనేమో లోపాయికారి ఒప్పందం కుదిర్చుకున్నట్లు తెలుస్తోంది. జహీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో మాజీ మంత్రి గీతారెడ్డి, మరో కీలక నాయకుడు నరోత్తం రెండు గ్రూపులుగా ఉండేది. కాంగ్రెస్‌లోని గ్రూపుల లొల్లి అసతృప్తులను పసిగట్టిన బీఆర్ఎస్ అధిష్టానం వెంటనే రంగంలోకి దిగింది. కాంగ్రెస్ నాయకుడు నరోత్తంతో మాట్లాడి నేరుగా సీఎం కార్యాలయానికే పిలుచుకుని గులాబీ కండువ కప్పేశారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పేరొందిన ఢిల్లీ వసంత్‌ను కూడా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్‌ను దెబ్బతీశారు. అలాగే సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి ఉన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాలనుకున్న చింత ప్రభాకర్‌కు ఆరోగ్య సమస్య వచ్చింది. మరో పక్క ఇక్కడ జగ్గారెడ్డికే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనేది ఇంటలీజెన్స్ నివేదిక ఇచ్చింది. దీంతో నేరుగా జగ్గారెడ్డినే మచ్చిక చేసుకునేందుకు బీఆర్ఎస్ అధిష్టానం ఓ మాజీ ఐఎఎస్ అధికారిని రంగంలోకి దింపింది. ఎమ్మెల్యే జగ్గారెడ్డికి చెందిన భూముల లిటిగేషన్స్‌ను క్లీయర్ చేయడం ద్వారా రాజీ కుదిరినట్లు విశ్వసనీయ సమాచారం. అదే విధంగా నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎమ్మెల్యే జగ్గారెడ్డికి కనీస ప్రాధాన్యత దక్కలేదు. ప్రోటోకాల్ కార్యక్రమాల్లో కూడా ఆయన కనిపించలేదు. అధికారులెవ్వరూ ఆయను సిఫార్సులను పట్టించుకునే వారు కాదు. కానీ..! ఇటీవల బీఆర్ఎస్ నుంచి సిగ్నల్స్ రావడంతో ఎమ్మెల్యేకు ప్రాధాన్యత పెరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగమైన దళిత బంధు, బీసీ, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, ఇతర పథకాల్లో సగం వరకు ఎమ్మెల్యే జగ్గారెడ్డి సిఫారస్ చేసిన వాళ్లకు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జగ్గారెడ్డిని మచ్చిక చేసుకోవడం ద్వారా బీఆర్ఎస్‌కు రాబోయే కాలంలో ఆయన ఏదో ఒక రకంగా సహకరిస్తారనే చర్చ వినిపిస్తుంది. అందోల్, జహీరాబాద్, సంగారెడ్డి మూడు నియోజకవ ర్గాల్లోనూ గ్రామ, మండల స్థాయిలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఇతర నాయకుల్ని బీఆర్ఎస్‌లో చేర్చుకుని చేరికలకు ప్రాధాన్య ఇస్తున్నారు.

అసంతృప్తిలకు పదవులతో చెక్..

బీఆర్ఎస్‌లో పదవులు రాకుండా ప్రాధాన్యత లేకుండా రగిలిపోతున్న అసంతృప్తుల్ని చల్లార్చేందుకు పదవుల ఎర విసిరారు. మూడు ప్రధాన నియోజకవర్గాల్లో రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవుల్ని కట్టబెట్టింది. జహీరాబాద్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ పరీదొద్దీన్ తనయుడు తన్వీర్‌కు టీఎస్ఐడీసీ చైర్మన్ పదవి ఇచ్చారు. పరీదొద్దీన్ అనుచరులంతా తన్వీర్‌కు పదవి రావడంతో పార్టీ కోసం యాక్టీవ్‌గా పనిచేసేలా మార్చుకున్నారు. అందోల్ నియోజకవర్గంలో ఉద్యమకారుడు జాగృతి నేతగా ఉన్న బిక్షపతికి కూడా స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడంతో ఉద్యమకారులకు ప్రాధాన్య ఇచ్చినట్లైంది. పటాన్‌చెరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి టికెట్ ఆశించారు. కొంతకాలంగా స్థానిక ఎమ్మెల్యే తనకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని అసంతృప్తిగా ఉన్నారు.కాంగ్రెస్‌లోకి వెళ్తారనే గుసగుసలు కూడా వినిపించాయి. దీంతో అలర్ట్ అయిన అధిష్టానం ఆయనకు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇచ్చి బుజ్జగించింది. సంగారెడ్డిలో చింత ప్రభాకర్‌కు కూడా ఇటీవల రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇచ్చారు. సంగారెడ్డి జిల్లాలోని ఐదు నియోజక వర్గాలకుగాను 4 రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులిచ్చారు.

మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాల్సిందే

- బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్లో ప్రజలకు రక్షణ కరువు
- మహిళలను వివస్త్రలు చేసి ఊరేగించి, లైంగిక దాడులు, హత్యలు జరగడం అమానవీయం
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు..













నవతెలంగాణ-సంగారెడ్డి,నారాయణఖేడ్, సిద్దిపేటఅర్బన్

గత కొన్ని నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో ప్రజలపై, కొన్ని తెగలపై, మహిళలపై జరుగుతున్న దాడులు, లైంగిక దాడులను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని.. మహిళలను వివస్త్రలను చేసి కాల్చి చంపుతున్నా చూస్తూ ఊరుకుంటున్న మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం), సీపీఐ, రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరిగిన అమానవీయ ఘటనను నిరసిస్తూ.. సంగారెడ్డి కొత్త బస్టాం డ్ వద్ద సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, నారాయణ ఖేడ్ చౌరస్తా వద్ద జరిగిన నిరసనలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్, సిద్దిపేట బ్లాక్ ఆఫీస్ చౌరస్తా వద్ద జరిగిన నిరసనలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ పాల్గొని మాట్లాడారు. బీజేపీ నేతలు ఒకవైపు భారత్ మతాకి జై అంటూ.. మరోవైపు దేశంలో మహిళలపై లైంగికదాడులు, హత్యలు జరుగు తున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపి ప్రభుత్వం తెగల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి మారణ హోమం సృష్టిస్తూ ప్రజలను, మహిళలను హింసిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను వివస్త్రలను చేసి నడిరోడ్డు పై ఊరేగిస్తూ లైంగికదాడి చేసి, హత్యలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలకులు పట్టించుకోకవడం దుర్మార్గమని మండిపడ్డారు. స్వయంగా ఆ రాష్ట్ర బీజేపీ ముఖ్యమంత్రి ఇక్కడ ఇలాంటి ఘటనలు సర్వసాధారణం అని పేర్కొనడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రిని తక్షణమే తొలగించి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను హింసించి చంపిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో కులం, మతం, దేశభక్తి పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొడుతూ తినే తిండి పైన, కట్టుకునే బట్టల పైన ఆంక్షలు విధిస్తూ ఎస్సీ, ఎస్టి, బి సి, మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని దాడులు, హత్యలు మానభంగాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మణిపూర్ రాష్ట్రం మారణ హోమానికి ఒడి గట్టిందన్నారు. వేలాది మంది ఆస్తులను కోల్పోయి నిరాశ్రయులు అయ్యారన్నారు. ఊర్లకు ఊర్లు వదిలి అడవిలో తల దాచుకున్నారని తెల్పారు. ప్రజాస్వామిక వాదులంతా బిజేపి దుశ్చర్యలను ఎండగట్టాలని, రాబోవు రోజుల్లో బిజెపికి రాజకీయ సమాధి కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం సంగారెడ్డిలో సీపీఐ నేతలు రెహమాన్, మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ.. మణిపూర్ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. మోడీ పాలనలో అచ్చదిన్ కాకుండా సచ్చే దినాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు యాదగిరి, నర్సింహులు, యాదవరెడ్డి, అశోక్, కృష్ణ, హర్షద్, శ్రీనివాస్, ప్రవీణ్, దాస్, సత్యనారా యణ, నారాయణఖేడ్‌లో ఏరియా కమిటీ కార్యదర్శి చిరం జీవి, నాయకులు నర్సింలు, అరుణ్ నాయకులు శంకర్, విజయ్, రవి, బస్వరాజు,నితిన్, సిద్దిపేటలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిలు చొప్పరి రవికుమార్, తునికి మహేష్ ప్రజా సంఘాల నాయకులు రాయనర్సు, మల్లయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్ : మతోన్మాద బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్ఎస్ఎస్, సంఘు పరివార్ శక్తులతో పేరిట అల్లరి ముఖాలను ప్రేరేపిస్తూ దళితులపై దాడులు చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ విమర్శించారు. మణిపూర్ లో మహిళలపై జరిగిన ఘటన పై సీపీఐ, సీపీఐ (ఎం)ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నల్లజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందంర్భంగా మాట్లాడుతూ మణిపూర్ ఘటనకు బాధ్యత వహిస్తూ మణిపూర్ సీఎం, దేశ ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలకు పూర్తిగా రక్షణ కరువైందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగికదాడులు, హత్య ఘటనలకు కారకులైన వారిని గుర్తించి వెంటనే బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేశ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, పిల్లి రజిని, గూడ పద్మ, జేరిపోతుల జనార్దన్, అయిలేని సంజీవరెడ్డి, మంద శ్రీనివాస్, బోనగిరి శంకర్, అయిలేని మల్లారెడ్డి, బొజ్జపురి రాజు, సిపిఐ నాయకులు జనగాం రాజు కుమార్, చిట్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి : మణిపూర్ ఘటనను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగారైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ.. మహిళలని నగ్నంగా ఊరేగించి లైంగికదాడి చేసి హత్య చేసిన దోషులకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వెంటనే బర్తరఫ్ చేయాలని, నరేంద్ర మోడీ బీజేపీ పాలిత రాష్ట్రా లలో జరుగుతున్న దాడులకు నైతిక బాధ్యత వహిస్తూ వెంట నే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర ంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సానాది భాస్కర్, ఐనాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, ఐద్వా జిల్లా కార్యదర్శి అత్తిని శారద, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బక్కేల్లి బాలకిషన్, సిఐటి యు నాయకులు ఆరుట్ల రవీందర్ తాడూరి మల్లేశం, కర్రోళ్ల ఎల్లయ్య, సార్ల యాదయ్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

కొండపాక : మండలంలోని దుద్దెడ గ్రామ అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఉమ్మడి కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య మాట్లాడుతూ.. మణిపూర్ ఘటనకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు కొమురయ్య శ్రీనివాస్, నర్సింలు, ఐలయ్య, చంద్రయ్య లక్ష్మణ్, ఆంజనేయులు, బిక్షపతి, లింగయ్య, సాయి కుమార్, ఆమూర్తి, కలమ్మ లక్ష్మి, లచ్చవ్వ పాల్గొన్నారు

సిద్దిపేట : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రోల్ల నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక కుకీ మహిళను నగ్నంగా ఊరేగిస్తూ, ఆమె శరీరంతో ఆడుకుంటూ హంతకమూక రెచ్చిపోతున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ హత్యాకాండ వెనుక ఉండి నడిపిస్తూ, ప్రోత్సహిస్తూ హంతక మూకలను కాపాడుతున్నదని ఆరోపించారు. బీజేపిని తుడిచిపెట్టక పోతే ఈ దేశ ప్రజలకు మిగిలేదేమీ ఉండదన్నారు. రాష్ట్ర సీఎంని, పీఎంని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

వానను కూడా లెక్కచేయకుండా.. ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

- నేటితో ముగింపు

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వం గత తొమ్మిదేండ్ల క్రితం ప్రకటించిన హామీల అమలు కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ సైకిల్ యాత్రను ఈనెల 18న చేర్యాలలో ప్రారం భించారు. కొన్ని రోజులుగా జోరున వాన పడుతున్నప్పటికీ... తడుస్తూనే జిల్లావ్యాప్తంగా యాత్రను కొనసాగిస్తున్నారు. ఎనిమిది రోజులపాటు విజయవంతంగా ఈ యాత్ర సాగింది. కాగా నేడు సిద్దిపేటలో ఈ యాత్ర ముగింపు సభను నిర్వహించనున్నారు.

సైకిల్ యాత్రలో ఎస్ఎఫ్ఐ నాయకులు హాస్టల్‌లను, ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను సందర్శిస్తూ, అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను విద్యార్థులకు వివరిస్తూ తమ యాత్రను కొన సాగిస్తున్నారు. సైకిల్ యాత్రకు ఊరు ఊరునా ఘన స్వాగ తం లభిస్తూ వచ్చింది. విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చి, ఎస్ఎఫ్ఐ నేతలు చెబుతున్న వివరాలను తెలుసు కుం టున్నారు. ముగింపు సభ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి హాజరుకానున్నట్లు సమాచారం.

డిమాండ్‌లు..

- సిద్దిపేటలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి.
- జిల్లా కేంద్రంలో 'లా' కాలేజీ ఏర్పాటు చేయాలి
- సిద్దిపేట జిల్లా కేంద్రంలో గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజిని ఏర్పాటు చేయాలి.
- చేర్యాల, దుబ్బాకలో ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి.
- పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు రూ.3500 ఇవ్వాలి. కాస్మోటిక్ చార్జీలతో పాటు రూ.500 కిట్లు తక్షణమే ఇవ్వాలి.
- జిల్లాలో ఖాళీగా ఉన్న లెక్చరర్స్, ఉపాధ్యాయ, వార్డెన్, వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలి.
- అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలి.
- విద్యార్థులకు సరిపోయే మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానపు గదులను నిర్మించాలి.
- హాస్టల్ విద్యార్థులందరికీ ప్రతినెలా మెడికల్ చెకప్ చేయించాలి.
- ప్రతి సంవత్సరం విద్యార్థులకు 4 జతల బట్టలు, బ్లాంకెట్స్ సరఫరా చేయాలి.
- మెనూ ప్రకారం భోజనం పెట్టాలి. వార్డెన్స్ పై అధికారులు చర్యలు తీసుకోవాలి.
- విద్యార్థినుల హాస్టల్స్ కు రక్షణ కల్పించాలి. వేధించిన వారిపై క్రిమినల్ కేసులను నామోదు చేయాలి.
- సంక్షేమ హాస్టళ్ళకు బడ్జెట్ లో అధిక నిధులను కేటాయించాలి.
- ఫెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.
- ప్రభుత్వ పాఠశాల్లో ఇంగ్లీష్ మీడియం క్లాసులు ప్రారంభించాలి.
- విద్యారంగానికి బడ్జెట్‌లో రాష్ట్రానికి 30 శాతం నిధులు కేటాయించాలి.
- కేజీబీవీ లో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి.
- ప్రభుత్వ పాఠశాలల్లో తొలగించిన స్కావెంజర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి.
- మన ఊరు-మన బడి, మన బస్తి- మనబడి ఇది అన్ని పాఠశాలలకు విస్తరించాలి. ఈపథకం అమలుకై నిధులు పెంచాలి.
- ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజిని ఏర్పాటు చేయాలి.
- ప్రతి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌కు స్పేషల్ ఆఫీసర్‌ను కేటాయించాలి.
- ప్రభుత్వ జూనియర్ కాలేజీలల్లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి.
- జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

జగదేవ్‌పూర్, కొమురవెల్లి మండలాల్లో యాత్ర..

నవతెలంగాణ-జగదేవ్‌పూర్, కొమురవెల్లి





ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని, జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం జగదేవపూర్, కొమురవెల్లి మండలాల్లో సాగింది. జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో గల ఎస్సీ హాస్టల్లో వసతులను పరిశీలించి విద్యా ర్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో సమస్యలను పరిశీలించారు. కొముంరవెల్లి కేంద్రానికి చేరుకున్న యాత్రకు మండల నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సర్పంచ్ లు చెరుకు రమణారెడ్డి, తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యు లు సనాది భాస్కర్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బాలకిషన్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శారదలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరవింద్, ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జగదేవ్‌పూర్‌లో నాయకులు శేఖర్, ప్రశాంత్, సంజీవులు, రంజీత్ రెడ్డి, భరత్, మధు, ప్రవీణ్, కొమువెల్లిలో జిల్లా అధ్యక్షులుఅరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్, ఆముదాల రంజిత్ రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖర్, సంతోష్,భాస్కర్, తాడూరి ప్రశాంత్,భరత్, మధు, ప్రవీణ్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-కల్హేర్

విదేశీ యాత్రకు వెళ్లి విజయవంతంగా స్వదేశానికి తిరిగి వచ్చిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని నారాయణ ఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆత్మ చైర్మన్ రామ్ సింగ్, కల్హేర్, సిర్గాపూర్ ఎంపీపీలు గుర్రపు సుశీల అంజయ్య, మహిపాల్ రెడ్డి, జడ్పిటిసిలు నరసింహారెడ్డి రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి మండల రైతు బంధు అధ్యక్షులు దుర్గారెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు నారాయణరావు, ఎంపీపీ తనయుడు జలంధర్, సిర్గాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవరావు పాటిల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఉప ముఖ్యమంత్రిని కలిసిన డాక్టర్ రవీందర్ గౌడ్



నవతెలంగాణ-జోగిపేట

మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహను సరోజినీ దేవి కంటి ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.రవీందర్ గౌడ్ కలిశారు. మంగళ వారం హైదరాబాద్లోని గాంధీభవన్లో ఆయన్ను కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీవల కాలంలో డాక్టర్ రవీందర్‌గౌడ్, హైదరాబాద్‌లోని సనత్ నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. జోగిపేట ప్రాంతానికి చెందిన ఆయన గత కొన్నేండ్లుగా సనత్ నగర్ నియోజకవర్గంలోని బల్కంపేటలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని, అక్కడ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ టికెట్‌ను ఆశిస్తూ పార్టీ పెద్దలను కలుస్తున్నట్లు తెలిసింది. కాగా గాంధీభవంలో దామోదరను మర్యాదగాపూర్వకంగా కలిసినట్లు డాక్టర్ రవీందర్ గౌడ్ తెలిపారు.



కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన భిక్షపతి

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ఐటీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేట్ చైర్మెన్ మఠం బిక్షపతి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసినా ఆయన పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆత్మకూరు నాగేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆత్మకూరు నగేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 31న మెగా జాబ్ మేళా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకులు, ఫౌండేషన్ చైర్మెన్ ఆత్మకూరు నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 31న గోకుల్ కన్వెన్షన్ సెంటర్ మల్కాపూర్ క్రాస్ రోడ్ సంగారెడ్డిలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మెగా జాబ్‌మేళా ఉంటుందన్నారు. ఈ జాబ్‌మేళాలో 100కు పైగా కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. రెండు వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. పదో తరగతి నుండి పీజీ వరకు గల నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9542137007, 8686831000లను సంప్రదించాలన్నారు



బైక్‌ను ఢీకొట్టిన కారు..

ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మునిపల్లి

యాక్టివా వాహనాన్ని వెనుక నుండి కారు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మునిపల్లి మండలం కంకోల్ ప్లాజా వద్ద సోమవారం జరిగింది. మునిపల్లి ఎస్సై చల్లా రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. సదాశివపేట పట్టణానికి చెందిన పోలా దశరథ్, అతని భార్య రుక్మిణి, కూతురు వైష్ణవితో కలిసి యాక్టివా స్కూటీపై జహీరాబాద్ నుంచి సదాశివపేటకు వస్తున్నాడు. ఈ క్రమంలో మునిపల్లి మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద వెనక నుంచి వచ్చిన కారు వారిని ఢీకొట్టగా.. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వారి వాహనాన్ని ఢీ కొట్టిన తర్వాత ముందుగా వెళుతున్న మరో బైక్‌ను సైతం ఢీకొట్టడంతో.. ఆ బైక్‌పై వెళ్తున్న షేక్ షబ్బీంకు కూడా బలమైన గాయాలయ్యాయి. పోలా దశరథ్ తమ్ముడు వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



పీఎన్ఆర్ టౌన్‌షిప్ హౌసింగ్ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని ఇంద్రేశం గ్రామపంచాయితీ లోని పిఎన్ఆర్ టౌన్ షిప్ హౌసింగ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం కాలనీవాసుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా నాల్లనాగుల మురళి, గౌరవ అధ్యక్షులుగా సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా మంకు విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా గద్దె నాగరాజు, కోశాధికారిగా మంచికట్ల భరత్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకన్న, జాయింట్ సెక్రటరీగా పోలీస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాసులు,నాయుడు , ముఖ్య సలహాదారులుగా గూడ శంకర్ , భోజరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీ సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.



సహాయక చర్యల్లో పాల్గొన్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

భారీ వర్షాల కారణంగా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తీలో భారీగా వరద నీరు చేరింది. దీంతో మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. కాలనీలో భారీగా చేరిన వరద నీరును జెసిబి సహాయంతో తొలగించే ఏర్పాట్లు చేశారు. పలు గృహాల్లోకి వరద నీరు చేరుకోవడంతో స్థానికుల ఇబ్బందులను గమనించి పారిశుధ్య సిబ్బందితో సహాయక చర్యలకు దిగారు. వరద నీటిని సిబ్బందితో తొలగించే చర్యలు తీసుకున్నారు. మరోసారి వర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని బస్తీ వాసులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మాజీ ఎంపిటీసీ రాజు, శ్రీకాంత్ (కౌన్సిలర్), నవీన్ , బస్తీ వాసులు, పరిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న రాయని చెరువు



నవతెలంగాణ-జిన్నారం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జిన్నారం మండల పరిధిలోని రాయని చెరువు పొంగిపొర్లుతున్నది. దాదాపు 700 ఎకరాల ఆయకట్టు కలిగిన ఈపెద్ద చెరువు అలుగులు పారుతుండడంతో జిన్నారం పరిసర గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి పలువురు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాయిని చెరువు నిండడం తమకెంతో ఆనందంగా ఉందంటూ.. రాయని చెరువు ఆయకట్టు ప్రాంతం రైతులకు జిన్నారం జంగంపేట పరిసర గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

ఎస్సైని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ -న్యాల్‌కల్

హద్నూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రామానాయుడును బసంత్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ.. నాయకులు, ప్రజలు, యువకులు మండలంలో శాంతిభద్రతలకు సహకరించాలన్నారు. సన్మానించిన వారిలో బీఆర్ఎస్ గ్రామ నాయకులు సంజు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రేమ్, చింటు, సురేష్ తదితరులు ఉన్నారు.

మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం), సీఐటీయూ, రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసనలు
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం









నవతెలంగాణ-పటాన్‌చెరు

మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం), సీఐటీయూ, రైతుసంఘం ఆధ్వర్యంలో మంగ ళవారం నిరసనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

పటాన్‌చెరులో సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.. మణిపూర్ రాష్ట్రంలో మే నెలలో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలో దుండగులను వెంటేనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ దాడులను చూసి సభ్య సమాజం తల దించుకోవాల్సి వస్తున్నదన్నారు. దీనికి మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలదే బాధ్యత అన్నారు. మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మణిపూర్ ప్రజలకు అండగా దేశ వ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎస్ నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు సుధాకర్,పాండురంగారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, కిరణ్, రాంచందర్, మనిరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : సీఐటీయూ, రైతుసంఘం ఆధ్వర్యంలో కొండాపూర్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, రైతు సంఘం నాయకులు రాజయ్య, బాబురావులు మాట్లాడుతూ.. మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానిగా కొనసాగే నైతిక అధికారాన్ని నరేంద్ర మోడీ కోల్పోయారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని, అల్లర్లు ఆపాలని, మహిళల మీద దాడులు చేస్తున్న దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, రైతు సంఘం నాయకులు, ఆసిఫ్ అలీ, వెంకయ్య, సంజీవులు, భాస్కర్, ఉస్మాన్, బుచ్చయ్య, కిషన్, శీను, సురేష్, రాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో అల్లకల్లోలం అవుతున్నా.. అక్కడి బీజేపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని.. శాంతి భద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వం ఉన్మాద చర్యలను ప్రేరేపిస్తున్నదని సీపీఐ(ఎం) డివిజన్ కన్వీనర్ డి.విద్యాసాగర్ ఆరోపించారు. తక్షణమే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం జోగిపేటలో చేపట్టిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. తక్షణమే రెండు వర్గాల మధ్య చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించి రాష్ట్రంలో శాంతి భద్రతను నెలకొల్పి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వెంకటేశం, శ్రీనివాస్, బలరాం, సుధాకర్,వసంత్ పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : మణిపూర్ ప్రభుత్వం పై అనర్హత వేటు వేసి.. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని సీపీఐ(ఎం) పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటి కార్యదర్శి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా బీరంగూడ గుడి కమాన్‌లో షకార్డులతో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణిపూర్‌లో మహిళకు, ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్రంలోని అటవీ వనరులు, ఖనిజ సంపదలను అదాని, అంబానీలకు కట్టబెట్టేందుకే ఘర్షణలను బీజేపీ రెచ్చగొడుతోందన్నారు. ఇలాంటి ఘర్షణలు చేస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న కేంద్ర బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. మణిపూర్ ప్రజలకు మేధావులు, ప్రజాతంత్ర వాదులు, దేశప్రజలు మొత్తం అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జార్జ్, జిలానీ, ఆనంద్,అంజిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకే లైసెన్సులు పంపిణీ



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రమాదాల నివారణకే యువతకు ఉచితంగా లైసెన్సులను పంపిణీ చేస్తున్నట్టు ఎమ్మెల్యే మాణిక్యరావు తెలిపారు. లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించి.. మాట్లాడారు. జహీరాబాద్ నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించినట్టు చెప్పారు. ఇందులో సుమారు 6000 మంది లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. అర్హులందరికీ దశలవారీగా లైసెన్సులను పంపిణీ చేయాలన్న లక్ష్యంతో క్యాంపు కార్యాలయంలో 100 మంది యువతీ యువకులకు లెర్నింగ్ లైసెన్స్ ధృవ పత్రాలను పంపిణీ చేశామన్నారు. లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది అనుకొని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నియమ నిబంధనలు తెలియజేస్తూనే ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ మేళావంటి మహత్తర కార్యక్రమం చేపట్టడం జరి గిందన్నారు. వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి దగ్గర లైసెన్స్ ఉండాలనే లక్ష్యంతో సొంత ఖర్చుతో డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వ డం జరుగుతుందన్నారు. ఇకపై ప్రతీరోజు 150 లెర్నింగ్ లైసెన్స్ ధృవ పత్రాలను ఇస్తారన్నారు. రానివారు ఎవరు అధైర్య పడకండి అని.. త్వరలో ప్రతి ఒక్కరికీ అందిస్తామ న్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నారాయణఖేడ్, కల్హేర్

ఇటీవలే విదేశీ పర్యటను ముగించుకుని స్వస్థలానికి వచ్చిన నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తిరిగి ప్రజా సేవకు అంకితమయ్యారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తున్నదన్నారు.

అనంతరం ఎంబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పక్రియలో భాగంగా నేరుగా దరఖాస్తులను ఎమ్మెల్యే స్వీకరించారు. సిర్గాపూర్ మండల కేంద్రంలో నూతన డీసీసీబీ బ్యాంక్ ఏర్పాటుకు స్థల సేకరణ కోసం ఎమ్మెల్యేను కోరగా.. అందుకు సానుకూలంగా స్పందించి త్వరలోనే స్థలాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మున్సిపల్ చైర్మెన్ రుబీనా బేగం, నజీబ్, ఆత్మ కమిటీ చైర్మన్ రామావత్ రాంసింగ్, ఎంపీపీ మహిపాల్ రెడ్డి, జెడ్పీటీసీలు నర్సింహా రెడ్డి, రాఘవరెడ్డి, మనూర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, జిల్లా జాగృతి అధ్యక్షులు అరుణ్ రాజ్ శేరీకర్, కల్హేర్ మండల పార్టీమాజీ అధ్యక్షులు నారాయణ రావు పాల్గొన్నారు.


పారిశుధ్యంతోనే రోగాల నిర్మూలన



నవతెలంగాణ-జహీరాబాద్

పారిశుధ్యంతోనే రోగాలను నిర్మూలించవచ్చని సామాజిక ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు ఢిల్లీ వసంత్ అన్నారు. మంత్రి హరీశ్‌రావు స్ఫూర్తితో మంగళ వారం జహీరాబాద్ పట్టణంలోని 1వ వార్డులో చేపట్టిన స్వచ్ఛ జహీరాబాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మురుగు నీళ్లను నిలువ ఉండకుండా చూసుకోవడంతో సీజనల్ వ్యాధులకు అడ్డు కట్టవేయాలన్నారు. ఈ స్వచ్ఛ జహీరాబాద్ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, విద్యావేత్తలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, రిటైర్డ్ అధికారులు, భాగస్వామ్యం పంచుకొని ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు. కాగా జహీరాబాద్ పట్టణంలోని పలు వాడల్లో ఢిల్లీ వసంత్ బృందం సభ్యులు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ వసంత్ అన్న బృంద సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బరూర్ దత్త్రాది ముదిరాజ్, తార్లపల్లి రమేష్, శివాజీ, విష్ణు వర్ధన్, గోపాల్, సంతోష్, శివ, మనోజ్, సుశాత్, స్టీవెన్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

న్యాయవాదుల రక్షణ కోసం 'న్యాయవాదుల రక్షణ చట్టం' తీసుకురావాలని కోరుతూ దేశ ప్రధానమంత్రికి, కేంద్ర న్యాయశాఖ మంత్రికి, కేంద్ర న్యాయశాఖ కార్యదర్శికి, తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంట్ ఉభయసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరికి లేఖలు రాసినట్టు ప్రముఖ న్యాయవాది మహమ్మద్ నిజామొద్దీన్ రషీద్ తెలిపారు. ఈ లేఖ ప్రతులను రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర న్యాయశాఖ మంత్రికి పంపినట్టు చెప్పారు. ఈ సందర్భంగా మహమ్మద్ నిజామొద్దీన్ రషీద్ మట్లాడుతూ.. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో తమ గళాన్ని వినిపించి, న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పడే విధంగా కృషి చేయాలని ప్రతి పార్లమెంట్ సభ్యుడిని కోరారు. ప్రజాస్వామ్యనికి మూలస్థంభాల్లో ఒక్కటైన న్యాయ వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర చాల ప్రధానమైనదన్నారు. నాటి స్వాతంత్ర ఉద్యమంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జాతిపిత మహత్మ గాంధీ, భారత రాజ్యంగ నిర్మాత. డా.బి. ఆర్. అంబేద్కర్ కూడా న్యాయవాద వృత్తి నుంచి వచ్చిన వారే అన్నారు. ప్రస్తుత చట్ట సభల్లో కూడా చాలా మంది న్యాయవాద వృత్తి నుండి వచ్చిన వారు ఉన్నారు. కాని నేడు కొన్ని దుష్టశక్తులు, దుష్ట వ్యక్తులు న్యాయవాదులపై బెదిరింపులకు, భౌతిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. న్యాయవాదులకే రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజల సంగతి ఎలా ఉంటుందన్నారు. తక్షణమే న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అధ్యాయన యాత్ర





నవతెలంగాణ-జహీరాబాద్, జోగిపేట

సంక్షేమ గురుకుల, కేజీబీవీ, హాస్టల్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళ వారం బైక్ అధ్యయన యాత్రను చేపట్టారు. రంజోల్ ఎస్సీ గురుకుల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి రమేష్ జెండా ఊపి యాత్రను ప్రారంభించగా, జోగిపేటలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో వారు మాట్లాడుతూ.. కేజీ టు పీజీ ఉచిత విద్యను అందజేస్తామని హామీ ఇచ్చి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందని.. ఇప్పటికీ పదేండ్లు అవుతున్నా ఆ హామీని నెరవేర్చలేదన్నారు. బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు కట్టించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. యాత్రలో భాగంగా పలు గురుకులాను సందర్శించినప్పుడు.. సొంత భవనం లేక చాలీచాలని గదుల్లో విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్‌చార్జీలను రూ.2500కి పెంచాలని అడిగితే.. అరకొరగా పెంచి గొప్పలు చెప్పుకుంటున్నదన్నారు. కాస్మోటిక్ చార్జీలు పెంచాలని లేదా కాస్మోటిక్ కిట్ ఇవ్వాలన్నారు. విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల రెండుసార్లు హాస్టల్ విద్యార్థులకు మెడికల్ చెకప్ చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రూ.5వేల 700 కోట్ల బకాయిలను విడుదల చేయాలన్నారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో జహీరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ ఏరియా కార్యదర్శి రాజేష్, ఏ ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి చంద్రవర్ధన్, దుర్గాప్రసాద్, ఆతిక్, మల్లేష్, హరీష్, గణేష్, నితిన్, ప్రసాద్,విష్ణువర్ధన్, రాఘువేంద్ర, జోగిపేటలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి సంతోష్, అధ్యక్షులు లక్ష్మణ్, అక్షయ్ కుమార్, బబ్లు శ్రీకాంత్, రజనీకాంత్, మహేష్, అనిల్, రాజు, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

18 ఏండ్లు నిండితే ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట

18 ఏండ్లు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆందోల్ ఉప తహసిల్దార్ మధుకర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. జోగిపేటలోని ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాలలో ఓటు నమోదు కార్యక్రమంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులుగా ఉన్న ప్రతీ ఒక్కరిని ఓటర్లుగా చేర్పించేందుకు ఎన్నికల కమిషన్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. కాగా ఓటర్లుగా నమోదు కావడానికి బీఎల్ఓ లను సంప్రదించాలన్నారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకొని దేశ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఓటర్లలో తప్పులు ఒప్పులు సరి చేసుకోవాలన్నారు. చనిపోయిన వారి పేర్లు తొలగించడం జరుగుతున్నదన్నారు. వికలాంగులు, 80 ఏండ్లు నిండిన ఓటర్లను గుర్తించి.. వారికి సరియైన సౌక్యరాలు కల్పించడం కోసం కేంద్రాలలో తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రంలో ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కళాశాల కరెస్పాండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ 'దళితబంధు' ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

దళితులందరికీ దళితబంధు పథకాన్ని వర్తింపజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న దళితులందరికీ రూ.10 లక్షలు ఇచ్చి అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకున్నది తప్పా, క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు చెబుతున్న హామీలుగా అలాగే మిగిలిపోతున్నాయని.. ఎన్నికల తర్వాత వాటిని రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోతున్నదన్నారు. నకాగా దళితబంధులో మొదటి దఫాగా గ్రామం మొత్తాన్ని ఒక యూనిట్‌గా సెలక్షన్ చేసి ప్రతీ దళిత కుటుంబానికి ఇచ్చామని, ఇప్పుడు గ్రామంలో పదిమందికి మాత్రమే ఇస్తామనడం సరైంది కాదన్నారు. అదేవిధంగా బీసీ కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహకారాన్ని చేస్తామని దరఖాస్తులు తీసుకున్నారని.. ప్రతి నెల 5వ తేదీన ఎంపిక చేసి 15వ తేదీ నాడు చెక్కుల పంపిణీ ఉంటుందని రాష్ట్ర మంత్రులు ప్రగల్భాలు పలికారన్నారు. అలాంటిది మరి ఇంత వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రతి గ్రామంలో దళితులను ఎంపిక చేసి దళిత బంధు, బీసీ కుల వృత్తుల అందరికీ వెంటనే లక్ష సహకారం చేయాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు ఏసోబు, సుజాత, రాజు, శ్రీకాంత్, మల్లేష్, నర్సింలు, సువర్ణ, గోపాల్, జైపాల్, సతీష్,వేణు తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ చేరిన మహిళా కార్యకర్తలు



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సమక్షంలో మహిళా కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సరితారెడ్డి మాట్లాడు తూ.. దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని, బొల్లారం మున్సిపల్ పరిధిలో ఆనంద్ కృష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు, కులమతాలకు అతీతంగా అందిస్తున్న తోడ్పాటును చూసి పార్టీలో చేరుతున్నట్లు ఆమె చెప్పారు. తాము కూడా సేవా కార్యక్రమాలలో భాగస్వామి కావాలని భావించి పార్టీలో చేరినట్టు చెప్పారు. పార్టీ అభివృద్ధి కోసం తామంతా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. తాను కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ముందుండి నడిపిస్తానన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకురాలు మేఘనా రెడ్డి, రోహిత్ సింగ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు రూ.లక్ష సాయం పట్ల హర్షం



నవతెలంగాణ-మునిపల్లి

మైనార్టీలకు పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం పట్ల మునిపల్లి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు అయన మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా పేదరికాన్ని నిర్మూలించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్.. బీసీ తరహాలో మైనార్టీలకు పథకాలను ప్రవేశ పెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇదివరకే విద్య ఉపాధి సహా పలు రంగాల్లో మైనార్టీలకు పలు పథకాలను అమలు చేస్తూ.. పేదరికాన్ని, వెనుకబాటును తొలగించేందుకు కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని. ఈ అవకాశాన్ని ప్రతి మైనార్టీ సహోదరుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ -పాపన్న పేట

విద్యా రంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తపస్ పాపన్నపేట మండల ప్రధాన కార్యదర్శి మెరుగు నరేందర్ అన్నారు. రాష్ట్ర శాఖ ఆదేశానుసారం ఉద్యమ కార్యాచరణలో భాగంగా తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ లక్ష్మణ్ బాబుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఉపాధ్యాయ విద్యా రంగంలోని అన్ని రకాల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఈ నెల 31 న డివిజన్ స్థాయిలో, ఆగస్టు 5 న జిల్లా స్థాయిలో జరిగే నిరసన కార్యక్రమాలలో, ఆగస్టు 19న రాష్ట్ర స్థాయిలో జరిగే మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజశేఖర్, శివలింగాగౌడ్, శ్యామ్ కుమార్,, మనోహర్ ,శ్రీనివాస్ రెడ్డి, వీరేశం ,రవీందర్, మల్లేశం, భూలి బాయి, స్వరూప రాణి, జరీనా ,యశోద, సుకన్య, పద్మ పాల్గొన్నారు.

27న టీఎన్జీవోల జిల్లా కార్యవర్గ సమావేశం



మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, రాజ్ కుమార్

నవతెలంగాణ-మెదక్

టీఎన్జీఓల జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఈనెల 27న ఉదయం 11 గంటలకు మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవన్‌లో నిర్వహించనున్నట్లు టీఎన్జీఓ మెదక్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దొంత నరేందర్, మినికి రాజ్ కుమార్‌లు మంగళవారం తెలిపారు. ఈ సమావేశంలో కారుణ్య నియామకాలు, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సమస్యలు, పిఆర్సి 2023, 317 జీవో బదిలీలు, టీఎన్జీవోల సభ్యత్వ నమోదు కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చ జరుగనున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్యమైన అంశాలపై కార్యవర్గ సమావేశం తీర్మానించడం జరుగుతుందన్నారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర బాధ్యులతో పాటు జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, డిపార్ట్మెంట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు హాజరవుతారని తెలిపారు.

పలు గ్రామాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-కొండపాక

సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ కొండపాక, కుకునూరుపల్లి మండలంలోని పలు గ్రామాలను మంగళవారం సందర్శించారు. బొబ్బాయి పల్లి, మాత్ పల్లి, రాంపల్లి, దర్గా, జప్తి నాచారం గ్రామాలను సందర్శించారు. పంచాయతీలలోని రికార్డులను పరిశీలించారు. బొబ్బాయి పల్లిలో పల్లె ప్రకృతి వనం, నర్సరీ, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక తదితర పనులను పరిశీలించారు. స్మశాన వాటిక వద్ద వాష్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని సర్పంచ్ శ్రీనివాస్‌కు సూచించారు. తిప్పారం మల్లన్న సాగర్ పార్క్ లో మొక్కలు నాటారు. దర్గా గ్రామంలోని తొమ్మిది మంది రైతులకు మంజూరైన స్ప్రింక్లర్‌ల సెట్‌లను అందజేశారు. కొండపాక మండలానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా ఆమెను ఎంపీపీ రాగల సుగుణ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కోల శ్రీనివాస్, డిపిఓ దేవకీదేవి, డీఎల్‌పీఓ వేదవతి, ఎంపీడీవో రామ్ రెడ్డి, రైతుబంధు సమితి కన్వీనర్ దుర్గయ్య పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసర సేవలకు కంట్రోల్ రూం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల దృష్ట్యా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, సిబ్బంది హెడ్ క్వార్టర్‌లో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండవద్దని, తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని తెలిపారు. వర్షాలకు తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దని హెచ్చరించారు. అలాగే పశువులు కరెంట్ స్తంభాల వద్దకు వెళ్లకుండా వాటిని కాపాడుకోవాలని పాడి రైతులకు తెలియజేశారు. కాచి చాలార్చిన నీటిని త్రాగాలని, వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసరాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెత్తను డోర్ టు డోర్ కలెక్షన్ చేయాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయాలని, శానిటేషన్ పూర్తిస్థాయిలో జరగాలన్నారు. ప్రజల అత్యవసర సేవల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. కంట్రోల్ రూమ్ నంబర్ 9391942254 కాల్ చేయాలన్నారు. అలాగే కరెంటు సమస్యల పరిష్కారం కోసం 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నెంబర్ 79016 77782 కు ఫోన్ చేయాలని ఎలక్ట్రికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ మదుసుధన్ సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు వాతావరణ శాఖ శాఖ హెచ్చరికలు దృష్టిలో ఉంచుకుని మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో వుండవద్దని తాత్కాలిక పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. రైతులు వ్యవసాయం కోసం చెరువుల వద్దకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్,విద్యుత్ వైర్లను కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దని, జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే రెవెన్యూ అధికారులకుగాని, పోలీసులకు 100 నెంబర్‌కుగాని, స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అత్యవసర సేవలకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

తపస్ ఆధ్వర్యంలో చేగుంట తహసిల్దార్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-చేగుంట

సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్ పేర్కొన్నారు. చేగుంట మండల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేసి, మధ్యంతర భృతి ఇవ్వాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, పీఈటిల పండిట్ల పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్జీటిలనుఓటు హక్కు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు చక్రవర్తి, వై.మాధవి, తపస్ చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, బాల్ శెట్టి రేఖ, సరస్వతి, రాధ సుమతి, అర్చన,శారదా రాజేశ్వర్,శంకర్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

శిఖం భూమి కబ్జా కుంట నీటికి గండి

- యథేచ్ఛగా సాగు
- ఆందోళనలో ఆయకట్టుదారులు





నవతెలంగాణ-టేక్మాల్

శిఖం భూమి కబ్జా చేసి కుంట నీటికి గండి కొట్టి యథేచ్ఛగా సాగు చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారని ఆయకట్టు సాగుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని షాబాద్ తాండ పరిధిలో గల బొచ్చు రెడ్డి కుంట, (కుందేళ్ళ కుంట) 6 ఎకరాల విస్తీర్ణంలో సర్వే నంబర్ 35లో ఈ కుంట ఉన్నది. 1982లో ఈ కుంటకు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ భర్త విట్టానాయక్ మరమ్మత్తుల నిమిత్తం రూ. 3 లక్షలు మంజూరు చేసి కుంటకు తూము అలుగును ఏర్పాటు చేయడంతో ఆయకట్టు చేసే రైతులకు ముఖాల్లో ఆనందాలు వెల్లివిరిశాయి. అప్పటి నుంచి ఈ కుంట కింద సుమారు 20 ఎకరాల సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తాజాగా 2000 సంవత్సరంలో మరోమారు కుంట మరమ్మతుల కోసం నిధులు (పది లక్షలు) మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ వచ్చాయి. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు జరగక అలాగే ఉంచారు. వర్షాకాలం ప్రారంభంలో తాండకు చెందిన కొంతమంది రైతులు జేసీబీలలు, ట్రాక్టర్లతో శిఖం తవ్వి సాగు భూమిగా తయారు చేసుకుంటున్నారు. గిరిజనులకు ప్రశ్నిస్తే వారిపై దాడులకు దిగుతున్నారని భయాందోళన చెందుతూ వాపోతున్నారు. నీటిలో రాళు మట్టిని కప్పి కుంటలు మూసివేస్తున్నారు. నీరు అధికంగా నిల్వ ఉండడంతో నీటిని కిందికి పంపించారు. అక్రమంగా కాటంతాది నీటిని దుర్వినియోగం చేసిన వారిపై చర్య తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ కార్మికుడి మృతి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తన బైక్‌పై పరిశ్రమలు డ్యూటీకి హాజరు కావడానికి వెళ్తున్న కార్మికుడిని బస్సు ఢీకొట్టడంతో గాయాల పాలైన కార్మికుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మనోహరాబాద్ మండలం కాలాకల్ గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండాపూర్ గ్రామ శివారు లోగల ప్రేమ ఫుడ్‌టెక్ పరిశ్రమలు వింజం రమేష్ ఉద్యోగం చేస్తున్నట్టు తెలిపారు. కాగా మంగళవారం ఉదయం 8:30 గంటల సమయంలో కొంపల్లి నుండి ప్రేమ ఫుడ్ పరిశ్రమకు బైక్‌పై వస్తుండగా కాళ్లకల్ గ్రామ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా నిజామాబాద్ వైపు వెళుతున్న బస్సు ఢీ కొట్టింది. దాంతో వింజం రమేష్‌కు గాయాలు కాగా అతనిని ఆసుపత్రికి తరలించారు. రమేష్ చికిత్స పొందుతూ ఈరోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో మృతి చెందాడు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ బాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మనోహరాబాద్ ఎస్సై సందీప్ రెడ్డి తెలిపారు

ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని శ్రీ రేణుకా మాత కల్యాణ వేదికలో మంగళవారం మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ సర్జరీకి సంబంధించిన ఆర్థోపెడిక్, ఈఎన్‌టి, గైనకాలజీ, పరీక్షలు, బీపీ, షుగర్, ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా సుమారు 2000 మంది వివిధ చికిత్సలు నిర్వహించి వాటికి సంబంధించిన మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి సోషల్ సర్వీస్ నిజాంపేట ఇంచార్జి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం మైనంపల్లి సోషల్ సర్వీస్ ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా కృషి చేస్తుందని, మైనంపల్లి రోహిత్ నాయకత్వంలో మెదక్ జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ఓ సభ్యులు కండే పవన్, శ్రీకాంత్, మంగ్య నాయక్, భాస్కర్ గౌడ్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

కురుస్తున్న వర్షం కూలుతున్న ఇండ్లు

- సహాయం కోసం అర్థిస్తున్న చేతులు



నవతెలంగాణ-టేక్మాల్

గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని జనాలు అల్లాడిపోతున్నారు. కూలిన ఇళ్లలోనే నివాసం చేస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. మండల పరిధిలోని పాల్వంచ గ్రామానికి చెందిన కంది చిన్న దుర్గయ్య ఇల్లు కూలిపోవడంతో, ఆ ఇంటిలోనే చిన్నపిల్లలను పెట్టుకొని ఇంట్లోకి చేరుతున్న నీటిని బయటకు ఎత్తిపోస్తూ ఎవరైనా సహాయం చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. మండల కేంద్రమైన టేక్మాల్ లో బత్తిని కిషన్‌కు చెందిన ఇల్లు కూలిపోవడంతో, అతడు భార్యతో పాటు చిన్న పిల్లలను దర్గాలో తలదాచుకుంటున్నారు. అనారోగ్యంతో ఉన్న అన్న రమేష్ (55) సంవత్సరాలు వర్షంలో తడుస్తూ మృతి చెందాడు. కళేబరాన్ని వాకిట్లో ఉంచుకొని దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

తూప్రాన్‌కు చేరుకున్న ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

- తూప్రాన్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్
- సంక్షేమ, కేజీబీవీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

విద్యా అభివృద్ధికై ఉద్యమాలను నిర్మిద్దాం అధ్యయనం పోరాటం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో శాస్త్రీయ విద్య కై విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర మంగళవారం తూప్రాన్ మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని హాస్టల్స్ సమస్యలు తెలుసుకోవడానికి ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర పెద్ద శంకరంపేట్ మండలంలో ప్రారంభమై అల్లాదుర్గం మండలం నుంచి టేక్మాల్ మండలం చేరుకుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గురుకులాలు అద్దె భవనలలో నడుస్తున్నాయని కేజీబీవి హాస్టల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ కిట్స్ రాలేదని దొడ్డు బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి విద్యార్థులకు సన్నబియ్యం అని చెప్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలని రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నోట్ బుక్స్, దుప్పట్లు ప్లేట్లు, పెట్టెలు, దుస్తువులు, రాలేదన్నారు. ప్రభుత్వ స్కూల్లో మధ్యాహ్నం భోజనం కరువైందని కార్మికులకు వేతనాలు విడుదల చేయకపోవడంతో వంట చేయడం లేదని అన్నారు. జిల్లాలో ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయని టీచర్ లెక్చర్స్ పోస్టులు భర్తీ చేయాలని ఇంకా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పార్ట్ టైం జాబ్ విద్యా బోధన జరుగుతుందని దీని వలన విద్యార్థులు చదువుకు దూరమైతారన్నారు. లేని మండలంలో జూనియర్ కళాశాలలు గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని, వివిధ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ సంఘర్షణ సైకిల్ యాత్రను ప్రారంభించిందన్నారు. అన్ని మండలాలు చేరుకొని 27వ తేదీన మెదక్‌లో ముగింపు కార్యక్రమం వుంటుందని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ఉపాధ్యక్షులు జగన్ సహాయ కార్యదర్శి అజయ్ డివిజన్ కార్యదర్శి కార్తిక్ జిల్లా కమిటీ సభ్యులు నవీన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



నవతెలంగాణ-వెల్దుర్తి

జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వ ర్యంలో మంగళవారం మాసాయిపేట మండల పరిధిలో రామంతపూర్ తాండ ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. పాఠశాల పిల్లల భోజనానికి ముందు చేతులు కడుక్కోవడం రోజువారి శరీరక వ్యాయామం ఆటలు క్రీడలు ఆడటం అనారోగ్యం బారిన పడకుండా వ్యక్తిగత శుభ్రత పాటించడం వంటి వాటి గురించి జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు పాఠశాల విద్యార్థులకు అవసరమైన హ్యాండ్ వాష్ లిక్విడ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్ కుమార్ ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ వారు నియమించిన విద్యా వాలంటీర్స్ శాంతి పోచాలు పాల్గొన్నారు.

బోనాలతో పంచాయతీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

పంచాయతీ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం రోజుకో విధంగా వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు బుధవారం వర్షంలో నిలబడి నిరసన తెలుపగా గురువారం రోడ్డుపై నాట్లు వేసుకుంటూ చేతిలో చిప్ప చెవిలో పువ్వులతో కార్మికులు నిరసన తెలిపారు. మంగళవారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ గుడి నుంచి ముత్యాలమ్మ గుడి వరకు పంచాయతీ కార్మికులు డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలను ఊరేగిస్తూ వినూత్న రీతిలో నిరసన ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వం స్పందించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా. గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల బాగోగుల కోసం కష్టపడి పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని 17 గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం అఖిలపక్ష జేఏసీ రెవెన్యూ డివిజన్ మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో లద్నూరు గ్రామంలో జేఏసీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రామడుగు బాలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జేఏసీ డివిజన్ నాయకులు ఆలేటి యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చేర్యాల ప్రాంతం దశాబ్దాల తరబడి ఉమ్మడి జిల్లాలో భౌగోళిక సామాజిక రాజకీయ సాంస్కృతిక వ్యాపార వాణిజ్య బంధాలను పెనవేసుకుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గణనీయమైన పాత్ర పోషించి మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని ఆయన తెలిపారు . ఈ ప్రాంతం నియోజకవర్గం పోయి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కాకపోగా చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట,కొమురవెల్లి మండలాలు అస్తిత్వాన్ని కోల్పోతున్నాయన్నారు. మద్దూరు ప్రజలు హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ పోవాలంటే 45 కిలోమీటర్లు దూరం వెళ్లాల్సి వస్తుందని దీనితో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు మేధావులు విద్యావంతులు మహిళలు యువకులు విద్యార్థులు రాజకీయాలకతీతంగా రెవెన్యూ డివిజన్ సాధించేవరకు పోరాడాలని కోరారు. అనంతరం గ్రామ జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా పూల శరత్ బాబు, వైస్ చైర్మన్‌గా మచ్చ ఉపేందర్, జీడికంటి కుమార్, ప్రధాన కార్యదర్శిగా బొంగోని బాలు, కమిటీ సభ్యులుగా కొలుపుల శీను కొండూరు స్వామి పాకాల రాములు మల్లారపు ఉపేందర్ మానేపెల్లి సుభాని చీర మహేందర్ కొమ్ము భాస్కర్‌లతో పాటు మరికొంతమందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల నాయకులు రాపాక బుచ్చిరెడ్డి జీడికంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-వెల్దుర్తి

విద్యారంగ ఉపా ధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్‌కు మంగళవారం తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాష్ భాస్కర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్ జిల్లా నాయకులు రాములు వివిధ సోదర సంఘాల నాయకులు ఎస్ జి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికల వెంకటేశం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ మహిళను పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన దొడ్ల రాణి ఇటీవలే ఆటో ప్రమాదంలో గాయపడింది. విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం రాణి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, నాయకులు కషబోయిన మహేష్, ఎం రాజు, వడ్డేపల్లి అనిల్ కుమార్, పాల్గొన్నారు

మహిళా సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్

- మున్సిపల్ చైర్మెన్ బొంది రాఘువేందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సంక్షేమానికి పాటుపడుతున్నట్టు గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బొంది రాఘవేందర్ గౌడ్‌లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల ఆరోగ్యం, పౌష్టికాహారం అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో న్యూట్రిషన్ కిట్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో గడా అధికారి ముత్యం రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల నీటిని అందించి మహిళలకు ఇబ్బందులు లేకుండా చేసినట్టు తెలిపారు. అలాగే ఆడపిల్ల వివాహానికి కళ్యాణ్ లక్ష్మి ద్వారా లక్ష రూపాయలను అందిస్తున్నట్లు తెలిపారు. పుట్టే బిడ్డ ఆరోగ్యంగా బలంగా ఉండాలని ఆలోచనతో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందిస్తున్నట్టు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులను దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను ఆపరేట్ చేసి ఉచితంగా మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని దాంతో ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, ఎంపీపీ స్వప్న వెంకటేష్ యాదవ్, తూప్రాన్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కావేరి గారి భగవాన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సర్పంచులు, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్, డాక్టర్ బాలనర్సయ్య, డాక్టర్ జోష్నా, పద్మజ, హారతి, మౌనిక మరియు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘ యువజన అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు పులబోయిన రవికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, నాయకులు కాశ బోయిన మహేష్, ఎం. రాజు, వడ్డేపల్లి అనిల్ , ముదిరాజ్ సంఘం నాయకులు డిష్ రాజు, సిద్ధ రాములు, ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులహక్కులను పరి రక్షించాలి



నవతెలంగాణ-పాపన్న పేట

విద్యార్థులహక్కులను పరి రక్షించాల్సిన బాధ్యత అందరి పై ఉందని షీ టీమ్ ఏఎస్ఐ రుక్సానా అన్నారు. మంగళ వారం చీకోడ్ - లింగాయ పల్లి ఉన్నత పాఠ శాలలో బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టు కుంటే, పోలీసులకు సమా చారం ఇవ్వాలని కోరారు. ఈవ్ టీజింగ్, ట్రాఫికింగ్ అరికట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సుశీల, టీచర్లు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలి

- గోప రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ బాబు గౌడ్

నవతెలంగాణ-మెదక్

తెలంగాణలో గౌడ కులస్తులు రాజకీయంగా సామాజికంగా ఏదగాలనే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని గౌడ ఆఫీషల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ బాబు గౌడ్ కోరారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ రేణుక మాత ఆలయంలో మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో గౌడ కులస్తులు రాజకీయాల్లో కీలక పాత్ర పోషించినప్పటికి ప్రాముఖ్యత గల పదవులు రాక జెండాలు మోయడంతోనే సరిపెట్టుకోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంఘటితంగా ముందుకు సాగి గౌడ్ లు రాజకీయంగా ఎదగాలని కోరారు. మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులకే పరిమితం కాకుండా చట్టసభల్లో సైతం గౌడ్ లు ప్రాతినిధ్యం వహించాలన్నారు. నాలుగు శాతం ఉన్న సామాజిక వర్గం ఆధిపత్యం చలాయిస్తూ అణగదొక్కుతున్న తరుణంలో జరిగే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గౌడ్‌లు సైతం ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడాలని సూచించారు.

మెదక్ జిల్లా అడక్ కమిటీ ఎన్నిక

గౌడ అఫిషల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మెదక్ జిల్లా అడక్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అడక్ కమిటీ కన్వీనర్‌గా కొండన్ సుభాష్ గౌడ్ , కో కన్వీనర్లుగా ఆరెళ్ళ జనార్దన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, జానకిరాం గౌడ్, శంకర్ గౌడ్, నాగుల గారి మల్లేశం గౌడ్, కోఆర్డినేటర్లుగా డాక్టర్ పెంటా గౌడ్ జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ గౌడ్‌లు సభ్యులుగా సాయి గౌడ్, యాడారం రామాగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని శ్రీనివాస్ గౌడ్, ఎన్నికల పరిశీలకులుగా బత్తిని సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంమోహన్ గౌడ్, జీవి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మీరయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, జానకి రాం గౌడ్, సీనియర్ నాయకులు పాండరి గౌడ్‌తో పాటు మెదక్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీడి కృష్ణగౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు సురేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు జనార్దన్ గౌడ్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, రాంచందర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, ముత్యం గౌడ్, అశోక్ గౌడ్, కృష్ణగౌడ్, తదితరులు ఉన్నారు.



నిరుపేదకు రూ.2.50 లక్షల ఎల్ఓసి



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన నందన బోయిన శ్రీహరి ఇటీవల ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి కింద పడడంతో అతనికి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో స్థానిక ప్రజా ప్రతినిధులతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్.వెంటనే రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో రూ. 2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నందన బోయిన నర్సింలు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి పురుషోత్తం, నాయకులు నందన బోయిన యాదగిరి, సత్తయ్య, కృష్ణ, నర్సింలు, ఉదయ్, జహంగీర్,రాజు, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

అంక్షాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం



నవతెలంగాణ-నంగునూరు

మండలం అంక్షాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని సర్పంచ్ పినకేశి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో చెందిన బస్సు సర్వీస్ ఖానాపూర్, అంక్షాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తాళ్లపల్లి,నల్ల పోచమ్మ దేవాలయం మీదుగా నంగునూరు వెళ్లేది. అంక్షాపూర్ గ్రామానికి వస్తే మరింత అనుకూలంగా ఉంటుందని సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో డీఐ నర్సింలుతో మాట్లాడారు. డిపో మేనేజర్ ఆదేశాల మేరకు అంక్షాపూర్ గ్రామం మీదుగా రాంచంద్రపూర్ నుంచి నంగునూరు వరుస పొడగించనైనది. దీంతో నంగునూరు నుంచి సికింద్రాబాద్‌కు బస్సు సౌకర్యం పట్ల గ్రామస్థులు తరుపున డీఎం, డీఐకి కృతజ్ఞతలు తెలియజేశారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



నవతెలంగాణ-తొగుట

2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, గడువు లోగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సిద్ది పేట జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల మురళీ ధర్ డిమాండ్ చేశారు. మంగళవారం విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని ఎత్తివేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగం సుదీర్ఘకాలంగా అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని ఆరోపించారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు లేకపోతే విద్యారంగం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే పిఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు పెండం శ్రీకాంత్, పెరుగు మల్లేశం, రమేష్ భగవాన్, మురళి, లింగం పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికుల జిల్లా మహాసభను విజయవంతం చేద్దాం



నవతెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని కొండ మల్లయ్య గార్డెన్లో ఈ నెల 30వ తేదిన ఉదయం 10 గంటలకు భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం ఆధ్వర్యంలో 14 రంగాలలో పనిచేస్తున్న కార్మికులతో జిల్లా మహా సభను నిర్వహిస్తున్నామని, కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బుల శ్రీశైలం కోరారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం విజయవంతంగా జిల్లా మహాసభను నిర్వహించామని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా 14 రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేద్దామన్నారు. ఈ సభకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సత్యం, కనకయ్య , ప్రశాంత్, శ్రీనివాస్, నర్సింలు, పరుశరాములు, యాదగిరి, దేవరాజు, కనకయ్య, మల్లేశం, అక్తర్, యాదగిరి, కనకయ్య, పోచయ్య, లింగం, రంగయ్య, ఎల్లం, బిక్షపతి, సాయిలు, గాలయ్య , తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

రైతు బీమా కోసం కొత్తగా పాస్‌బుక్కులు పొందిన రైతులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని మద్దూరు ఏవో రామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని బెక్కల్ , బైరాన్ పల్లి గ్రామాలలో రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండలంలో 646 రైతు బీమా దరఖాస్తులు చేయవలసినవి ఉన్నవి. కావున రైతులందరూ తప్పకుండా మీ దగ్గరలో ఉన్న రైతు వేదికలో ఏఈఓ కి రైతు బీమా దరఖాస్తు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అనూష, కల్పనరైతులు పాల్గొన్నారు

అందరికి భరోసాగా బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల కు సంక్షేమ పథకాలు అందజేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం భరోసాగా నిలిచిందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండలంలోని అయా గ్రామాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రసమయి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం పెరుకబండ గ్రామానికి చెందిన పోతు సురేశ్ కు ఎస్సీ కార్పోరేషన్ ద్వార మంజూరీ అయిన ఆటోను లబ్దిదారుడికి ఎమ్మెల్యే అందజేశారు. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలోని నాగుల చెరువు మత్తడి పడుతుండడంతో మత్స్యకారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. గుగ్గిల్ల గ్రామానికి చెందిన చెప్యాల లింగయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే రసమయి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంపీపీ నిర్మల, అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

మానసకు లాప్ టాప్ బహుకరణ



నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయిపల్లి గ్రామానికి చెందిన చింతల మానస ఇటీవలే జేఈఈలో ఉత్తీర్ణత పొంది కాన్పూర్ ఐఐటిలో సీటు సాధించింది. దుబ్బాక ఖ్యాతిని పెంచిన మానసను అభినందిస్తూ 'ల్యాప్ టాప్' ను బహుకరిస్తారని ఎమ్మెల్యే రఘునందన్ రావు హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతల మానసకు ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా 'ల్యాప్ టాప్'ను బహుమతిగా అందజేశారు. పేద కుటుంబమైన మానసకు అండగా ఉంటానన్నారు. బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ చింత సంతోష్ కుమార్, జిల్లా నాయకులు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, నాయకులు,కార్యకర్తలున్నారు.

పడకేసిన పారిశుధ్యం

- 20 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె
- గ్రామాల్లో అపరిశుభ్రత, పంచాయతీ సేవలకు అంతరాయం ఇబ్బందులు పడుతున్న జనం







నవతెలంగాణ-దౌల్తాబాద్

సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు ఈ నెల 6 నుంచి సమ్మె బాటపట్టారు. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం లోపించడం తోపాటు ఇతర సేవలు అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 20 రోజులుగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు టెంట్లు ఏర్పాటు చేసుకుని నిరసన తెలుపుతున్నారు. దీంతో చెత్త సేకరణ, తరలింపు నిలిచిపోయి, వీధుల్లో, రోడ్ల పక్కన, చెత్తాచెదారం దర్శనమిస్తున్నది. దుర్వాసన వస్తోంది. డ్రైనేజీల్లో మురుగునీరు స్తంభించింది. హోటళ్లు, వివిధ దుకాణాల వద్ద వ్యర్థాలంతా అక్కడే పడి ఉంటున్నాయి. దోమల బెడద కూడా పెరుగుతోంది. సమ్మె నేపథ్యంలో గ్రామాల్లో కనీస సేవలు కూడా అందకుండా పోతున్నాయని సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఆందోళన చెందుతున్నారు. చెత్త తరలింపు, రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం చేయడం, ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరించడం, తాగునీటి సరఫరా తదితర సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటున్నారు. పలు చోట్ల వర్షాలతో మట్టిరోడ్లు బురదమయంగా మారగా, చెత్తాచెదారం బురదలో కలిసి దుర్వాసన వెదజల్లుతోందని చెబుతున్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు గ్రామ పంచాయతీ సిబ్బంది రోజురోజుకూ సమ్మె తీవ్రతను ఉధృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. తమను పర్మనెంట్ చేయాలని, జీతాలు పెంచాలని, తగిన రక్షణ పరికరాలు ఇవ్వాలని కోరుతున్నారు. వీరికి పలు కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు కూడా సంఘీభావం ప్రకటించాయి.

సమ్మెతో స్తంభించిన పరిపాలన

గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కార్మికు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు 20 రోజులుగా నిరవధిక సమ్మెకు దిగారు. దీంతో గ్రామాల్లో పరిపాలన స్తంభించిపో దీంతో రోజువారీ చేయాల్సిన పనులన్నింటికీ ఆటంకం ఏర్పడింది. మురుగు కాల్వల శుభ్రం చేయడం, ఇంటింటి చెత్త సేకరణ, తరలించడం. డంపింగ్ యార్డు నిర్వహణ, హరితహారం మొక్కలకు నీళ్ల పట్టడం, ట్యాంకులకు నీటిని ఎక్కించడంప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు, పన్నుల వసూళ్లు, వీధులు ఊడ్చడం, తదితర పనులన్నీ నిలిచిపోయాయి. ఇదే క్రమంలో అడపాదడపా కురుస్తున్న వర్షాలతో కాలానుగుణ (సీజనల్). వ్యాధులు విస్తరించే అవకాశాలున్నాయి. అధికార యంత్రాంగం మాత్రం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోపోవడం, పారిశుధ్య లోపం కారణంగా రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని గ్రామవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డిమాండ్లు ఏంటంటే

జీవో నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తివేసి, తమ ఉద్యోగులను క్రమబద్ధీకరించి కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో పని చేసే వారికి రూ.10 లక్షల కార్పొరేట్ వైద్యం, రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని కోరుతున్నారు. ఏటా అందించే ఏకరూప దుస్తులు, సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలకు డబ్బులను అలవెన్సు రూపంలో చెల్లించాలంటున్నారు. విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి రూ. 10 లక్షల పరిహారం అందించాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు లైసెన్సుల జారీతోపాటు ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి అంత్యక్రియలకు తక్షణమే రూ.30 వేలు చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సిబ్బందిపై ఉన్నతాధికారులు వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తున్నారు.

వర్షంలోనూ వంటా వార్పుతో పంచాయతీ కార్మికుల నిరసన

- 20వ రోజుకు చేరుకున్న సమ్మె
- వర్షంలోనూ నిరసన













నవతెలంగాణ-దౌల్తాబాద్ :

కనీస వేతనాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రతను కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర పిలుపు మేరకు సమ్మె 20 రోజు సందర్భంగా వర్షంలోనే వంటా వార్పు నిర్వహించి ప్రభుత్వ వైఖరికి నిరసన తెలిపారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బోటుక రాములు మాట్లాడుతూ 20 రోజులుగా సమ్మెను కొనసాగిస్తున్నా ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేకపోవడం సిగ్గుచేటన్నారు. కార్మిక సమస్యలను పోరాడి సాధించుకునేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల రమ, బ్యాగరి లచ్చయ్య, బ్యాగారి కిషన్ , ఆంజనేయులు, రవి, మాందాపురం నాగయ్య, రాజలింగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

తమ సమస్యల పరిష్కారం కొరకు గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె 20 రోజుకు చేరుకుంది గజ్వేల్ ఐఓసీ వద్ద జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో సీఐటీయూ జిల్లా నాయకులు వెంకట చారి పాల్గొన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే అంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఏళ్ల తరబడి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈనెల 27 న నిర్వహిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ ముట్టడి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మహాలక్ష్మి, బెజగామ ,స్వామి నాంపల్లి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని నిరసిస్తూ వర్షంలోనూ నిరవధిక సమ్మె చేపట్టారు. నంగునూరు మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె 20 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య మాట్లాడుతూ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా 24 గ్రామాల కార్మికులందరూ సమ్మెలో పాల్గొన్నామన్నారు. సమ్మెకు ప్రభుత్వం దిగివచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల కార్యదర్శి బిల్లం బాలయ్య, పిల్లి రవీందర్, అంకని పరుశురాములు, ఇప్పల శేఖర్, నీల కలవ్వ, దేవవ్వ, కనకవ్వ, యాదవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె 20వ రోజుకు చేరుకుంది. మంగళవారం కార్మికులు వర్షంలో సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల కాపాడేందుకు మురికి కాలువలు తీసే కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దుర్గయ్య మామిడి సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు

నవతెలంగాణ-తొగుట

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం పట్టించుకోక పోవడం సరి కాదని మండల అధ్యక్షుడు మస్కురి శంకర్ అన్నారు. మంగళవారం రోజుకు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యల పట్ల స్పందించి మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. మల్లేశం, నాగరాజు, ప్రభాకర్, కొమురయ్య, మల్లేశం, ముత్యాలు, మల్లయ్య, కనకయ్య, మల్లయ్య ఉన్నారు.

నవతెలంగాణ-కోహెడ

గ్రామపంచాయితి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె మంగళవారంతో 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల ఆరోగ్యం దృష్టిలోకి తీసుకొని వెట్టి చాకిరి చేస్తున్న తమకు సరైన వేతనం లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. స్వరాష్ట్రంలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వం ఆదమరిచిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాల పెంపుదలతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తలారి అనిల్‌కుమార్, వేణు, బిక్షపతి, అతవ్వ, లక్ష్మి, కొమురయ్య, సంపత్, రాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత కమ్యూనిష్టులది

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాతిరెడ్డి వెంకట రెడ్డి
- మంత్రి హరీశ్ రావు వాఖ్యలపై సీపీఐ నాయకుల ధ్వజం



నవతెలంగాణ-బెజ్జంకి

బడుగుబలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య, కార్మిక, కర్షక హక్కుల పరిరక్షణ కోసం,పెత్తందారుల దోపిడీపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత కమ్యూనిష్టులదని.. ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ.. ప్రజలను అణచివేతకు గురిచేస్తూ..అభివృద్ధి పేరుతో ప్రజా ధనాన్ని దోపిడీ చేస్తూ పరిపాలన సాగిస్తున్న ఘనత కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాతిరెడ్డి వెంకట రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు కమ్యూనిష్టుల పార్టీలకు కార్యకర్తలు లేరని చేసిన వాఖ్యలను మంగళవారం సీపీఐ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ అనుబంధ సంస్థలతో పాటు,ప్రయివేట్ రంగాల్లో వివిధ స్థాయిలో కార్మికులు కమ్యూనిష్టు పార్టీలకు అనుబంధంగా పనిచేస్తున్నారని.. పోరాటాలే కమ్యూనిష్టుల సిద్ధాంతమని..ప్రభుత్వాలపై పోరాటాలు చేసే వారందరూ పరోక్షంగా కమ్యూనిష్టులేనని మంత్రి హరీశ్ రావు తెలుసుకోవాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిష్టుల ప్రాబల్యం ఎంతో మంత్రి మర్చిపోయారని గుర్తు చేశారు. కమీషన్ల కోసం పనిచేసే వారు బీఆర్ఎస్‌లో ఉన్నారని. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే వారు కమ్యూనిష్టుపార్టీల్లో ఉన్నారని తెలుసుకోవాలన్నారు. సిద్దిపేట జిల్లాలో కమ్యూనిష్టులు చేస్తున్న పోరాటాలు ప్రజలు గమనిస్తున్నార ని. కమ్యూనిష్టుల పార్టీలపై మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను పునరాలోచించి ఇప్పటికైన వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఐ నాయకులు నిమ్మ ధర్మారెడ్డి, దొంతరవేణి మహేష్, కట్కూరీ నరేష్, కుంభం రాములు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

- ఎస్సై నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన విలలబోయిన లింగమ్మ ఇంట్లో ఎవరులేని సమయంలో ఈ నెల 24న గుర్తు తెలియని వ్యక్తులు రూ. 30 వేల నగదును దోచుకెళ్ళినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగమ్మ ఇంట్లో ఎవరు లేనిసమయంలో నగదును దోచుకెళ్లారని, రాత్రి సమయాలలో అనుమానస్పదంగా ఎవరైన కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. లింగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-కొండపాక

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊడెం రఘువరన్ రెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారంకోసం చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండపాక తహసిల్దార్ రామేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ అమలు చేయాలని కోరారు. 317 జీవో ప్రకారం స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు అవకాశం కల్పించాలన్నారు. ప్రతి పాఠశాలకు స్కావెంజర్లను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కొండపాక అధ్యక్షులు బుచ్చి రెడ్డి , రాష్ట్ర బాధ్యులు మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, గోపాల్ రెడ్డి, పరశురాములు పాల్గొన్నారు.

వంతుల వారిగా వీఆర్ఏల విధులను కొనసాగించాలి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

వంతుల వారిగా వీఆర్ఏల విధులను కొనసాగించాలని వీఆర్ఏలు నర్సింలు, మేకల నాగరాజులు కోరారు. ఈ మేరకు మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 81 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తరాలబడి వీఆర్ఏగా కొనసాగిస్తుంటే నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ అదనంగా జీవోలను విడుదల చేస్తూ వీఆర్ఏలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పిట్ల ప్రశాంతు బోయిన సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు, అధికారుల నిర్లక్ష్యంతో నిలిచి పోయిన పనులు

ప్రమాదంగా మారిన పిల్లర్ల గుంతలు





నవతెలంగాణ-తొగుట

కాంట్రాక్టు,అధికారుల నిర్లక్ష్యంతో మన ఊరు-మన బడి పనులు నిలిపోయాయని ఉపసర్పంచ్ మల్లుగారి శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం గుడికందుల ఉన్నత పాఠశాలలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం 7 నెలల క్రితం పాఠశాలలో ఎస్ఆర్ఈజీయెస్ నిధులతో మన ఊరు-మన బడి పనులలో భాగంగా డైనింగ్ హాల్, వంట గది మంజూరైందని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో డైనింగ్ హాల్ వంటగది నిర్మాణం కోసం పిల్లర్ల గుంతలు తీసి పనులు ప్రారంభించారు. పిల్లర్లు నిలిపే వరకు పనులు చేశారు. యెస్ఎంసీ చైర్మన్, కాంట్రాక్టర్ మధ్య గొడవలు పెట్టుకొని పనులు నిలిపి వేశారన్నారు. గుంతలలో మట్టిని పూడ్చకుండా వదిలి వేశారు. గుంతలలో భారీగా నీరు చేరి ప్రమాదంగా మారాయని వాటిని పూడ్చివేయాలని సంబంధిత పీఆర్ ఏఈ ఫోన్ ద్వారా అడిగితే తనకేమీ తెలియదు, పాఠశాల కమిటీ చూసు కుంటుందని సమాధానమిచ్చారన్నారు. పనుల కోసం నిధుల విలువ అంచనా సుమారు రూ.18. లక్షల మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే రూ.4, లక్షల 70 వేలు విడుదలయ్యాయన్నారు. ప్రమాదకరంగా ఉన్న గుంతలలో విద్యార్థులు ప్రమాదాల బారిన పడితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. సంబంధిత పీఆర్ ఏఈ అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలలన్నారు. అధికారుల నిర్లక్ష్యమా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా అంటూ ప్రశ్నించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలి మాట్లాడుతూ యెస్ఎంసీ, చైర్మన్, కాంట్రాక్టర్ మధ్య గొడవ తలెత్తి పనులు నిలిపివేశారని అన్నారు. పిల్లర్ల గుంతలు బారి లోతుగా ఉన్నాయని, అందులో వర్షాల వల్ల గుంతల్లో నిండా నీళ్ల నిండి ఉన్నా యని చెప్పారు. విద్యార్థులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. తక్షణమే స్పందించి గుంతలు పూడ్చివేయాలని ఆమె కోరారు.

కాకతీయలో గ్రీన్ డే సెలబ్రేషన్స్



నవ తెలంగాణ- సిద్దిపేట

పట్టణంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో గ్రీన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే చిన్ననాటి నుంచి విద్యార్థులకు, ప్రకృతి పట్ల, ప్రేమను పంచే విధంగా, ఈ కార్యక్రమాన్ని చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్యాట్ వాక్ కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం



నవ తెలంగాణ-దుబ్బాక

వర్షాకాలం అంటేనే వ్యాధులు ప్రబలే కాలమని,ప్రజలు తమ ఇంటితోపాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తద్వారా దోమలు, ఈగల వ్యాప్తిని అరికట్టవచ్చని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి తెలిపారు. మంగళవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి 4,5 వార్డుల్లో వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్‌తో కలిసి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దుంపలపల్లి లోని 4, 5 వార్డుల్లో రోడ్లకిరువైపులా,ఇళ్ల మధ్యలోని ఖాళీ స్థలాల్లో నిలిచిన నిల్వ నీటిలో దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా ఉండేందుకు 'ఆయిల్ బాల్స్, యాంటీ లార్వా రసాయనాన్ని' పిచికారి చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పురపాలిక పరిధిలోని 20 వార్డుల్లో ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడేను నిర్వహిస్తున్నామని చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఇంచార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ యం.దిలీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

రైతు బీమా దరఖాస్తులు స్వీకరణ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ నాగారం, ఉమ్మాపూర్ గ్రామాలలోని రైతులకు మంగళవారం ఏఈఓ ప్రణీత రైతు బీమా దరఖాస్తులను పరిశీలించి నమోదు చేశారు. దీంతోపాటు వానకాలం పంట సాగు వివరాలను నమోదు చేశారు. కొత్త పట్టాదారు పాసుబుక్కులు కలిగిన రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవలన్నారు ......

పాఠశాలలకు కేటాయించిన నిధులపై తనిఖీలు



నవ తెలంగాణ దౌల్తాబాద్

మండల వనరుల కేంద్రం దౌల్తాబాద్‌లో గత సంవత్సరం పాఠశాలలకు కేటాయించిన నిధులపై మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆదర్శ పాఠశాల కస్తూర్బా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ పాల్గొన్నారు. గత సంవత్సరం పాఠశాల గ్రాంట్ నిధులు సంబంధించిన తనిఖీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మండల వనరుల కేంద్రం, కాంప్లెక్స్ సంబంధించిన నిధుల నిర్వహణ గురించి ఆడిట్ చేయటం జరిగింది. మండలంలోని 35 పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బండి నరసవ్వ తనిఖీ ఆఫీసర్ సురేష్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాశం బసవరాజు వేణుగోపాల్ శ్రీనివాస్ మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మొహర్రం పండుగ కోసం ఐదు వేల విరాళం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో జరుగుతున్న మొహర్రం (పీర్ల పండుగ) కోసం గ్రామ ఎంపీటీసీ బెదురు తిరుపతి ఐదు వేల రూపాయల విరాళాం అందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ నకిర్త రాజమల్లు, మొహర్రం అధ్యక్షులు బండి ప్రశాంత్, ఉపాధ్యక్షులు పంగ అరవింద్, కార్యవర్గ సభ్యులు చిలుకల బాల్ రెడ్డి, బెదురు రథం, బొల్లు రాజు, పొలబోయిన కిషన్, రుత్విక్, బెదురు శ్రీను, అనరాజుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

180 మంది లర్నింగ్ లైసెన్స్‌లు పంపిణీ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

సిద్దిపేట ఆర్టీఏ కార్యాలయంలో మంగళవారం దుబ్బాక మండలానికి చెందిన 180 మందికి లర్నింగ్ లైసెన్స్ పత్రాలను అందించినట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరీ శేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ ఎంపీ చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దుబ్బాక నియోజకవర్గ కేంద్రానికి చెందిన యువత, ప్రజలకు తాము ఈ లర్నింగ్ లైసెన్స్ పత్రాలను అందించామన్నారు. అధికారుల పర్యవేక్షణలో ట్రైయల్ చేసిన వారికి లైసెన్సులు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ ఈర్షద్ హుస్సేన్, దుబ్బాక మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ ఇంచార్జ్ అంబటి జగన్ గౌడ్ , దుబ్బాక మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మర్కంటి నవీన్, పెద్దగుండవెల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు పడాల నరేష్ , బిట్ల పర్శారాములు తదితరులు ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరం



నవ తెలంగాణ-రాయపోల్

గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, సన్ మేడ్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు, మందులు ఉచితంగా ప్రజలకు అందించడానికి సన్ మేడ్ హాస్పిటల్ తిరుమలగిరి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌలాన, ఉప సర్పంచ్ బాబు, వైద్యులు డా. అవినాష్, డా. సాయి చంద్ర, డా. ప్రియాంక, డా. షేక్ అబ్బాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎండి ఇమామ్, వడ్డేపల్లి గ్రామ అధ్యక్షులు రవి, ఉదయపూర్ గ్రామ అధ్యక్షుడు నర్సింలు, నాయకులు ఎండి గౌస్, సల్మాన్, ప్రసాద్ గౌడ్, నాగులు, మస్తాన్ అలీ, షేక్ షాదుల్లా, సందీప్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు వీఆర్ఏల పాలాభిషేకం

నవతెలంగాణ-తొగుట

రాష్ట్రంలోని విఆర్ఏలను క్రమబద్ధీకరిస్తు జీవో విడుదల చేసిన సీఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ విఆర్ఎలు హర్షం వ్యక్తం చేశారు. జివో ఉత్తర్వులు జారి చేసినందుకు,అలాగే 61యేండ్లు దాటినా వారి వారసులకు కారుణ్య నియమకాలు కల్పిస్తున్నందుకు విఆర్ఎలు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు టంకరి నర్సింలు, మన్నే మల్లేశం, మస్కురి కూమర్, బంటు మనోజ్, సౌజన్య, పిట్లమల్లయ్య, మస్కురి పెంటయ్య,వడ్డే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కూక్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేల్ జీతం అందించడానికి జీవో విడుదల చేసినందుకు మర్కుక్ మండల వీఆర్ఎలు మంగళవారం మండల కేంద్రంలో పాలభిషేకం చేశారు. అనంతరం తాశీల్దార్ కార్యాలయంలో తాశీల్దార్ భాగ్యరేఖకు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఎలు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్ర మంత్రులు హరీష్, కేటీఆర్ తమ సమస్యలను గుర్తించి ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం శుభ సూచకమని, తాము ఎల్లప్పుడూ కెసిఆర్‌కు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఎల సంఘం నాయకులు వెంకటేష్, రాంబాబు, గోవర్ధన్, నాగరాజు, ఆయా గ్రామాల వీఆర్ఏలు తదితరులున్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్

వీఆర్ఏలు సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నిరువధిక సమ్మెను చేపట్టిన విషయం తెలిసిందే. సమ్మెకు ప్రభుత్వం దిగివచ్చి వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించినట్లుగా జీవో విడుదల చేయడంతో మంగళవారం దౌల్తాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నీరుడి స్వప్న యాదగిరి, నీరుడి భాగ్యశ్రీ , కౌకూరి మమత, నీరుడి శ్రీనివాస్, బాలమణి రజిత రాకేష్ కనకరాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయడంపై మంగళవారం హుస్నాబాద్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యే సతీష్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వీఆర్ఏలను గుర్తించి పర్మినెంట్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.






భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం

పొరుతున్న పెద్ద వాగు



నవతెలంగాణ-నంగునూరు

అల్పపీడన ద్రోణి ప్రభావంతో రెండు రోజుల నుంచి నంగునూరు మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. మంగళవారం మధ్యాహ్నం నంగునూరు మండలంలో భారీ వర్షం కురిసింది. పలు గ్రామాల్లో వర్షంతో మట్టి రోడ్లు చిత్తడిగా మారాయి. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండకూడదని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. నాటు వేసిన పొలాల్లో నీరు నిల్వ ఉంచకూడదని వ్యవసాయ అధికారులు తెలిపారు. నంగునూరు మండలం దర్గపల్లి శివారులో చెక్ డ్యాంపై కల్వర్టు పనులు కొనసాగుతున్నాయి. దర్గపల్లి నుంచి చిన్న కోడూరు మండలానికి వెళ్ళేందుకు తాత్కాలికంగా పైపులు వేసి రోడ్డు వేశారు. వర్షాలకు ఆ రోడ్డు తెగిపోయింది. దీంతో ఆ మార్గం గుండా వెళ్ళేందుకు వీలు లేకుండా పోయింది. నంగునూరు మండలంలో కురిసిన వర్షాలకు పెద్ద వాగు మరో సారి నిండి పారుతుంది.పెద్ద వాగుపై ఉన్న తొమ్మిది చెక్ డ్యాంలు నిండి ప్రవహిస్తున్నాయి. దీంతో పెద్ద వాగు జలకళ సంతరించు కుంటుంది. ఎటూ చూసినా నీళ్ళే నీళ్ళు కనబడుతున్నాయి. పెద్ద వాగు ఉధృతంగా ప్రవహించడంతో రెండవసారి కోహెడ మండలం బస్వాపూర్ గ్రామ సరిహద్దుల్లో మోయతుమ్మద వాగుపై రాకపోకలు నిలిచిపోయాయి. సముద్రాల క్రాసింగ్ నుంచి గట్లమల్యాల, నంగునూరు మండల కేంద్రం మీదుగా రాంపూర్ క్రాసింగ్ ద్వారా సిద్దిపేటకు వాహనాలు తరలించారు. వ్యవసాయ పనుల్లో ఉన్న కూలీలు భారీ వర్షాల వల్ల ఇంటిముఖం పట్టారు..

మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లా అదిష నల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగర్వాల్



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంపద వనాలను విజయవంతం చేయాలని జిల్లా అదిష నల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం చందా పూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మల్లన్న సాగర్ ముంపు గ్రామం వేములఘాట్ శివారులోని 10 ఎకరాల భూమిలో ఉన్న సంపద వనంలో గతంలో నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రదేశంలో పిచ్చి మొక్కల ను తొలగించాలని చుట్టూ పెన్సింగ్ చేసి ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ఇందులో 7890 మొక్కలు పూర్తిగా నాటా లని, వాటిని ఏపుగా పెరిగేందుకు అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారం మొక్కలు నాటి పెంచేందుకు అందరూ సహకరించాలన్నారు. గ్రామానికి 50 మంది చొప్పున రోజుకు 500 మందితో మొక్కలను నాటాలని ఆదేశించా రు.. అనంతరం ఏపీఓ కిషన్ ఈజీయెస్ పనులు సరిగా చేయడం లేదని గత 10 సంవత్సరాలు మండలం లో కొనసాగుతున్నరని విదులు సరిగా నిర్వహిం చడం లేదని అతనిపై తగు చర్యలు తీసుకోవాలని చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు మిగతా సర్పంచ్ ఆమోదంతో ఫిర్యాదు చేశారు.

చెరువు నిండడం పట్ల ఎంపి హర్షం



నవ తెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పెద్ద చెరువు నిండడం పట్ల మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన దుబ్బాక పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువును మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, నిండుకుండను తలపిస్తున్న చెరువును చూసి తన మనసు ఉప్పొంగిపోయిందన్నారు. ఎంపీ వెంట జడ్పీటిసి కడతాల రవీందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,కౌన్సిలర్ ఆస యాదగిరి,బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి,పట్టణ అధ్యక్షుడు వంశీకృష్ణ గౌడ్,సీనియర్ నాయకులు గన్నె భూమిరెడ్డి,బండి రాజు,కొత్త కిషన్ రెడ్డి,దొమ్మట భూపాల్,మూర్తి శ్రీనివాస్ రెడ్డి,ఆస పెద్దముత్యం, పలువురున్నారు.

మైనార్టీలకు కేసీఆర్ లక్ష రూపాయలు ఆర్థిక సాయం

నవతెలంగాణ- గజ్వేల్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మైనార్టీలకు లక్ష రూపాయల సహకారం చేస్తామని చెప్పడం మైనార్టీలకు వరం లాంటిదని సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు కే. విరాసత్‌అలి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్స రాలుగా ముస్లిం మైనార్టీలకు అన్ని రంగాల్లో కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో మైనార్టీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత ఒక కేసీఆర్‌కే దక్కిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా మైనార్టీల కోసం పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కుట్టు మిషన్ల పంపిణీ మైనార్టీ ముస్లింలకు వరంలాంటిది అన్నారు. మంత్రి హరీష్ రావు, మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-గజ్వేల్ : వర్షాలతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. వర్షాలు బాగా కురుస్తున్నందున శిథిలమైన ఇళ్లలో ఉండవద్దన్నారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇనుప విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్ల వద్ద వర్షాకాలంలో ఉండవద్దని ఆమె పేర్కొన్నారు. వర్షంలో ఎలాంటి సమస్య ఉన్న తమ సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు.

బీఆర్ఎస్ మరింత బలోపేతం

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత బలోపేతం చేస్తామని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, కౌన్సిలర్ గుంటకు శిరీష రాజు అన్నారు. మంగళవారం సీఎం మినీ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గజ్వేల్‌లో జెండా ఎగరేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా మరోసారి అధికారం వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

సబ్బండ వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-మర్కుక్ : సబ్బండ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్ లో రజక సంఘ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని సదురు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ర్యాకం స్వామి, పాపొల్ల రాజు, తదితరులున్నారు.

వర్మి కంపోస్ట్ ఎరువు కొనుగోసిన ఉపసర్పంచ్

నవతెలంగాణ-మర్కుక్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్లె ప్రగతి కార్యక్రమంలో తడి చెత్త పొడి చెత్త సేకరణలో భాగంగా మర్కుక్ మండలంలోని చేబర్తి గ్రామంలో తడి చెత్తతో తయారుచేసిన సహజ సిద్ధమైన వర్మి కంపోస్ట్ ఎరువును గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కిలోకు,రూ.10 విక్రయానికి సిద్ధం చేశారు. మంగళవారం గ్రామ ఉపసర్పంచ్ స్వామి,రూ. 1500 , 150 కిలోల ఎరువును కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తయారుచేసిన సహజ సిద్ధమైన వర్మి కంపోస్ట్ ఎరువు కొనడానికి రైతులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ రైతులు తదితరులు ఉన్నారు

మంత్రిని కలిసి ఆశీస్సులు తీసుకున్న ఆత్మ కమిటి చైర్మెన్ రంగారెడ్డి

నవతెలంగాణ-జగదేవపూర్ : ములుగు డివిజన్ ఆత్మకమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి తన జన్మదిన సందర్భంగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కీ రెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి తన్నీరు హరీష్ రావు ను మంగళవారం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ములుగు ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి,వర్గల్ మండల మాజీ బిఆరెస్ అధ్యక్షులు దేవగనిక నాగరాజు, కొండపోచమ్మ దేవాలయ డైరెక్టర్ దాచరం కనకయ్య, పలుగుగడ్డ గ్రామ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి, పలుగుగడ్డ బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల అంజయ్య, రాజారామ్‌లు ఉన్నారు.

రూ.5వేల ఫిక్స్డ్ డిపాజిట్ బాండ్ అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

ఆడపిల్ల బరువు కాదు ఆ ఇంటి ఆత్మగౌరవ మంటూ, పేద ఇంట్లో పుట్టిన మొదటి ఆడపిల్లకు రూ.5 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను 'ఇందిరమ్మ తోబుట్టు' అన్న కార్యక్రమం ద్వారా అందిస్తూ చేయూతగా నిలుస్తుంది టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్. అందులో భాగంగా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 19వ వార్డుకు చెందిన దాసారం సింధుజ- శ్రీకాంత్ దంపతులకు జన్మించిన తొలి ఆడబిడ్డకు బేబీ డ్రెస్, బేబీ కిట్‌తో పాటు రూ.5 వేల ఫిక్సుడు డిపాజిట్ బాండును కత్తి కార్తీక గౌడ్ అందజేశారు. కాంగ్రెస్ నాయకులు ఐరేని సాయితేజ గౌడ్, కొత్త దేవి రెడ్డి,మిద్దె భూపాల్ గౌడ్, ఎల్లం ఉన్నారు.

బీజేపీ పాలనలో అతి కిరాతకమైన ఘటనలు

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీజేపీ ప్రభుత్వ పాలనలో అతి కిరాతకమైన ఘటనలు జరుగుతున్నా మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం బీజేపీ నిరంకుషత్వ పాలనకు నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్ విమర్శించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణిపూర్‌లోని విలువైన సంపదను బీజేపీ కుట్రపూరితంగా కొట్టేయడానికి ప్రయత్నిస్తోందని, దీనికి అడ్డుపడుతున్న గిరిజనులపై మరో వర్గాన్ని ఉసిగొల్పి అల్లర్లు సృష్టిస్తున్నరని ఆరోపించారు. అక్కడి ప్రజలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో మేమే బలంగా ఉన్నాం

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి.

నవతెలంగాణ- గజ్వేల్ : సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని రానున్న ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని తీసుకొని వెళ్తున్నామని ప్రజల నుంచి అపూర్వస్పందన వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆయన పేర్కొన్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ డిక్లరేషన్ ప్రకారం ప్రచారం నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.

28న పెన్షన్ సంకల్ప రథ యాత్ర

నవ తెలంగాణ- గజ్వేల్ : పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలనే డిమాండ్ తో టి ఎస్ సి పి ఎస్ సి యు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా చేపట్టిన రథ యాత్ర ఈ నెల 28వ ఉదయం గజ్వేల్ పట్టణం కు చేరుతున్న సందర్భంలో గజ్వేల్‌లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ అనేది ప్రభుత్వ ఉద్యోగికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, కానీ సిపిఎస్ విధానం పేరుతో ఉద్యోగుల సొమ్మును షేర్ మార్కెట్‌లో పెట్టడం ద్వారా ఉద్యోగుల పెన్షన్‌కు గ్యారంటీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు షేక్ బిలల్, ప్రవీణ్,సౌజన్యశ్వేత తదితరులు పాల్గొన్నారు.


పార్ట్ టైం పోస్టుల భర్తీకి 28న డెమో

నవతెలంగాణ-చేర్యాల: సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కోహెడ, వర్గల్, దుద్దెడ, హుస్నాబాద్, కొండపాక లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి పార్ట్ టైం ప్రాతిపదికన సిద్దిపేట మండలంలోని మిట్టపల్లి లో ఈనెల 28న డెమో నిర్వహించి ఎంపిక చేస్తామని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల జిల్లా కోఆర్డినేటర్ బి.అశోక్ బాబు మంగళవారం తెలిపారు. పార్ట్ టైం పోస్టులు వివరాలు ఖాళీల వారీగా చేర్యాల బాలుర పాఠశాలలో పిజిటి(ఇంగ్లీష్), అర్హతలు ఎంఏ (ఇంగ్లీష్) బీఈడీ, కోహెడ బాలుర జేయల్ (ఇంగ్లీష్), ఎంఏ (ఇంగ్లీష్),బీఈడీ, వర్గల్ బాలుర పిజిటి (మ్యాస్), ఎంఎస్సీ (మ్యాస్),బీఈడీ, దుద్దెడ బాలుర జేయల్ (ఇంగ్లీష్), ఎంఏ (ఇంగ్లీష్) బీఈడీ, హుస్నాబాద్ బాలికల జేఎల్ పిజిటి (మ్యాస్), ఎంఎస్సీ (మ్యాస్) బీఈడీ, కొండపాక బాలికల సిజిటి లకు డెమో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

నవతెలంగాణ-దుబ్బాక : దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన బండి రాజయ్య ప్రమాదవశాత్తు మరణించాడు.విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎంపీ వెంట 12 వ కౌన్సిలర్ బట్టు యాదమ్మ ఎల్లం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి రాజు,గన్నె భూమిరెడ్డి, పలువురున్నారు.

భిక్షాటనతో పారిశుద్ధ్య కార్మికుల నిరసన



నవ తెలంగాణ-రాయపోల్

గ్రామపంచాయతీ పారిశుద్ధ్య, కారోబార్, బిల్ కలెక్టరులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె రాయపోల్ మండల కేంద్రంలో మంగళవారం భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షులు భారత్ మాట్లాడుతు గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 19 వేలు వేతనం ఇవ్వాలని,ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఆదివారం, పండుగ సెలవులు జాతీయత సెలవు దినాలలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, ఉపాధ్యక్షులు మన్నె బాలరాజు, బోడ ఎల్లం, దయ్యాల నరసయ్య, తుడుం లక్ష్మి, ఊషనగళ్ళ నరసయ్య, గూని ఎల్లవ్వ, గొల్లపల్లి బిక్షపతి, గొల్లపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరుకున్న కార్మికుల సమ్మె

నవ తెలంగాణ-మిరు దొడ్డి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని సీఐటీయూ మండల కార్యదర్శి మద్యల అంజయ్య సురేందర్‌లు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు స్వచ్ఛ గ్రామం పేరుపై పంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటూ గ్రామ సర్పంచ్ ప్రజాప్రతినిధులు, అధికారులు వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ సురేందర్ లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

